సంపుటం 11 సంచిక 278

స్థాపితము 1925 రిజిష్టరు నం H45

గోలకొండ పత్రిక

హైదరాబాద్ 19-10-1958 ఆదివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

తెలంగాణా మహాసభ సదస్సు

హైదరాబాద్, అక్టోబర్ 18: అక్టోబరు 23, 24 తేదీలలో హైదరాబాదు నగరంలో తెలంగాణా మహాసభ ప్రత్యేక సదస్సు జరుగుతుంది. తెలంగాణపు వివిధ భాగాలనుండి దీనికి దాదాపు 15 వందల డెలిగేట్లు హాజరు కాగలరని అంచనా.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత పెరిగి పోయిన తెలంగాణా ప్రజల ఇబ్బందుల ప్రధానిన్రెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షులు ధేబర్ ఇతర అగ్రనాయకుల దృష్టికితెచ్చే ఉద్దేశంతో ఏ.ఐ.సి.సి. సమావేశానికి ముందుగా ఈ సదస్సు జరుపబడు చున్నదని మహాసభ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈనాయకులకు మహాసభ పక్షాన ప్రత్యేకంగా మెమొరాండములు సమర్పించ బడగలవు కూడా.

ప్రశస్తమైన
హోమియోపథిక్ అండ్ బయోకెమిక్ మందులకు
రామకృష్ణా హోమియో స్టోర్సు
(అమెరికా బోరిక్ అండ్ టాఫిల్ మందుల దిగుమతిదారులు)
సాగర్ టాకీస్ సమీపమున హైదరాబాదు-1
బార్ రోడ్ విజయవాడ-1

సంస్కృతం, వేదముల అభ్యసన ఏ ఒక్కరి సొత్తు కాదు

'పరిస్థితులు క్రొత్తవిశ్వవిద్యాలయాలస్థాపనకు అనుకూలంగా లేవు'

అల్వాల సంస్కృత కళాశాల, వేదపాఠశాల ప్రారంభోత్సవంలో డాక్టర్ శ్రీమాలి ప్రసంగం

హైదరాబాదు, అక్టోబరు 18

దేశంలో క్రొత్తగా విశ్వవిద్యాలయాల స్థాపనకు ప్రస్తుతసమయం ఏమంత అనువుగా లేదని, ఐనా సంస్కృత విశ్వవిద్యాలయప్రతిపాదనను గూర్చి ముందుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌తో సంప్రతించడం తగునని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి ఇక్కడ అభిప్రాయపడినారు.

సంస్కృత విద్యాకేంద్రసమితివారు ప్రస్తుతం తాము నడిపే సంస్కృతకళాశాలను యూనివర్శిటీగా మార్చదలుస్తుండటాన్ని ప్రస్తావిస్తూ డాక్టర్ శ్రీ మాలి సింగిల్ ఫాకుల్టి విశ్వవిద్యాలయాలు ఎంతవరకు వాంఛనీయమో ముందుగా బాగా విచారించుకొనాలని అన్నారు. ఇప్పుడు దేశంలోగల విశ్వవిద్యాలయాలలో యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ తగినంతగా సహాయం చేయలేక పోతున్నదని రెండవ పంచవర్షాళికలో విశ్వవిద్యాలయాలసహాయార్థం ప్రత్యేకించబడినది. 20కోట్లు 18 కోట్లకు కుదింపబడినవని సూచించారు.

హైదరాబాద్ నగరానికి పదిమైళ్ళ దూరంలో గల అల్వాలలో కేంద్రీ సంస్కృత కళాశాలకు వేద పాఠశాల ప్రారంభోత్సవంసందర్భములో డాక్టర్ శ్రీ మాలి మతం మరియు విజ్ఞానాన్ని జోడించి మానవాభ్యుదయానికి ఉపయోగించాలన్నారు. సంస్కృతఅభ్యసనానికి ప్రాధాన్యాన్ని ఇవ్వవలసినదే. దేశపు విద్యావిధానపునర్నిర్మాణంలో మనపూర్వసాంప్రదాయాలను సంస్కృతిని గ్రహించడంతో పాటు పైన్సు మరియు సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఆధునిక అవసరాల విస్మరింపలేమని అన్నారు. సంస్కృతం మరుగున పడిపోయినదంటేఅది కాలగమనంమరియు మారుతున్న సాంఘికప్రయోజనాలకు అనుగుణంగా పరిణతిచెందకుండా ఆగిపోయినందువల్ల నేనని అభిప్రాయ పడినారు.

లోకసభస్పీకర్ శ్రీ అనంతశయనయ్యంగార్ తమ ప్రారంభ ప్రసంగములో సంస్కృతభాష ప్రాధాన్యాన్ని వివరించారు. మనదేశపు అన్ని భాషలకు సంస్కృతం మూలమని ఈభాషను పునరుద్ధరించాలని కోరారు. సంస్కృతం వేదాలు ఏ ఒక్కరి సొత్తు కాదు అన్ని కులాలు వర్గాలతెగలవారుఅభ్యసింపవచ్చునని అన్నారు.

కరాచిలో జీవితావసర వస్తువుల కరువు

ధరల తగ్గుదల కారణంగా విపరీత కొనుగోలు వల్ల ఏర్పడిన స్థితి

కరాచీ, అక్టోబరు 18

జీవితావసర వస్తువుల ధరల తగ్గింపు, బ్లాక్ మార్కెట్ నిరోధానికి మార్షల్‌లా పరిపాలకులు తీసుకొన్న చర్యలవల్ల వస్తువులధరలు తగ్గి పూర్వం కల కృత్రిమ కొరతకు మారుగా వాస్తవంగానే జీవితావసర వస్తువుల కరువు ఏర్పడే ప్రమాదం పాకిస్థాన్ అంతటా దాపురించినది.

కట్టలేనిపాలు ఇప్పుడు అమ్మవలసి వస్తున్నందున పాలవాళ్ళు 50 శాతము వాడకందారులకు పాలు అందించలేక పోతున్నారు. ఇక జీవితావసర వస్తువుల దుకాణదారులు తమ సరుకులు అయిపోయినందున వ్యాపారాన్ని ఎత్తివేసి మూలకు కూర్చొనే పరిస్థితి ఏర్పడినది

ఇప్పుడు కరాచిలో రోజుకు పదిలక్షల రూపాయలకు పైగా షాపింగ్ జరుగుచున్నదనిఅంచనా. అధికారులు చాలినంత వస్తు సామగ్రినే కొనుక్కోవాలని ధరలుతగ్గినందున ఎక్కువ సరుకుల కొనుక్కోరాదనిచేస్తున్నవిజ్ఞప్తులు ప్రజలపై ఎట్టి ప్రభావాన్ని చూపడం లేదు. ప్రభుత్వం విదేశాలనుండి విలాస వస్తువుల దిగుమతుల ఆపివేయగలదని అత్యవసరమని భావించువస్తువుల దిగుమతిని మాత్రమే అనుమతించగలదని చేసినప్రకటనవల్ల విలాసవస్తువులధరలు గడచిన కొన్ని రోజులనుండి తిరిగి పెరిగినవి. లాహోర్‌లో ఒక్క రోజులో 80 వేల రూపాయలనెయ్యి అమ్ముడు పోయినదట.

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

హైదరాబాద్, అక్టో 17

1958 ఆగస్టు నెలలో రాష్ట్రంలో 502 మంది శాశ్వతులు అయినారు. వైద్య, సౌకర్యాలకు అస్తులైన భీమా చేసిన వారి నికరసంఖ్య నెలాఖరున 846. ఈ నెల 133 వ్యక్తిగత కేసులను గురించిన నివేదికలందినవి. శాశ్వతిక అంగవైకల్యపు కేసులుగానుయు, 3271, శాశ్వత అంగవైకల్యపు కేసులుకానుయు, 616 చెల్లించబడింది, అనారోగ్య బెనిఫిట్ చెల్లింపులు యింత వరకు 8608 చెల్లించిన మొత్తం రు 40,589. ఎక్స్‌టెండెడ్ అనారోగ్య బెనిఫిట్ మొత్తం రు 684; ఈ నెలలో 36 ప్రసూతికేసులు కొత్తగా చేర్చుకున్నారు: రు. 2119లు ప్రసూతి సహాయం చెల్లించబడింది.

జంట నగరాలలో మూతపడిన పరిశ్రమలు

ప్రభుత్వం నియమించిన పరిధిని విస్తృతం చేయాలని అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబరు 18

తాజ్ గ్లాస్ ఫ్యాక్టరీ మూసివేతకు కారణాల విచారించడానికై ప్రభుత్వం నియమించిన కమిటీ పరిధిని విస్తృతంచేసిజంట నగరాలలో ఈమధ్యమూతపడిన 29 ఇతరపరిశ్రమల గూర్చిగూడా విచారింపచేయాలని కమ్యూనిస్టు పార్టీ నగర కమిటీ కార్యదర్శికి కె ఎల్, మహేంద్ర నేడుకోరారు.

పార్టీ మూడవ మహాసభకు ఈతను సమర్పించిన నివేదికలో కొన్ని పరిశ్రమలు సక్రమంగా నిర్వహింపబడటం లేదని వాటి మేనేజిమెంటును గూర్చి విచారణ చేయాలని ఇంకా కొన్ని చిన్న తరహా మరియు కుటీర పరిశ్రమల స్థితిగూడా అవిధంగానే ఉన్నదని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినదాదిగా నిరుద్యోగం ముఖ్యంగా ముస్లింలలో పెరిగిపోయినదని వీరు సూచించారు. ఆహార ధాన్యాలు ఔషధాలపై అమ్మకం మరియు ఆక్షాయి పన్నుల విధించడంవల్ల బీద మరియు మధ్యతరగతి ప్రజలపైననే భారం పెరుగుచున్నదని అమ్మకం పన్ను గూడా ఏకస్థాయిలో విధించబడాలని కోరారు.

త్వరలో చాంగ్రైషేక్‌తో డలెస్ చర్చలు

వాషింగ్‌టన్, అక్టో 18

జాతీయచైనా అధ్యక్షుడు జనరల్ చాంగ్రైషేక్‌తో చర్చల కోసం అమెరికాస్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డలెస్ ఫార్మోజా వెళ్ళనున్నాడు

ప్రస్తుతం పోప్ పయస్ అస్వస్థతతో తన్నాల్లో పాల్గొంటూ రోంలో ఉన్న డలెస్ అక్కడినుండే తైపె వెళ్తాడు

తెలంగాణకు గుండె వంటి పోచంపాడు ప్రాజెక్టు

ఈ ప్రణాళిక రెండోదశలోనో, మూడో ప్రణాళికలోనో చేపట్టబడుతుందని శ్రీ జె.వి. నరసింగరావు ప్రకటన

ఖమ్మం, అక్టో 18

ఖమ్మం జిల్లా నీటి పారుదల మహాసభ స్థానికవర్తకసంఘ కార్యాలయములో ఈనెల 18 వ తేదీన జరిగినప్పుడు జిల్లాలో ఇంతవరకూ పాగిన నీటి పారుదల అభివృద్ధి గూర్చి పలువురు చర్చించారు. జిల్లా చీఫ్ ఇంజనీర్ జిల్లా మొత్తము మీద ప్రథమ పంచవర్ష ప్రణాళికలో బాగు చేయబడిన చెరువులు, ప్రాజెక్టులు ద్వితీయ ప్రణాళికలో ప్రారంభించబడిన చెరువులు ప్రాజెక్టుల వివరాల్ని తెలియజేశారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ఇంతవరకూ జరిగిన ఇరిగేషన్ అభివృద్ధి జరుగవలసిన పనులూ నివేదించారు.

ఎన్ని సౌకర్యాలు కల్పించినాతృప్తి పరచజాలని ప్రజలను నీటి వనరులు కల్పించడం ద్వారా సంతృప్తుల్నిచేయ వచ్చునని రైతుకు నీటివసతే జీవనాధారమనీ పంటలు అధికంగా పండించాలి అనే ప్రభుత్వనినాదం ఈదేశాలంటే మైనర్ ఇరిగేషన్ ముఖ్యమనీ ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వంవారు ప్రాజెక్టులను, చెరువులను తొందరగా నిర్మించలేకపోయినా రైతులు తమ స్వంత భూములలో నిర్మించుకున్న చిన్న చిన్న కుంటలు కాలువలు మొదలయిన వాటిని నిర్దాక్షిణ్యంగా తెగగొడుతున్నారు. పర్మిషన్ లేదనే సెపంతో అటువంటికుంటలను తెగగొట్టడం చాలా అన్యాయమని శ్రీ వెంగళరావు అన్నారు.

ఇరిగేషన్‌మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ప్రసంగిస్తూ ప్రభుత్వం ఇరిగేషన్ విషయంలో అనుకున్నంతఅభివృద్ధిని సాధించలేని మాట నిజమేననీ ఒక్క తెలంగాణమేకాకుండా ఆంధ్రలో కూడా వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయనీ ఆంధ్ర తెలంగాణ అనే నినాదం విస్మరించి రెండు ప్రాంతాల సమైక్యాభివృద్ధికి మనమంతా పాటుపడాల్సిఉందనీ ఉద్బోధించారు.

పోచంపాడుప్రాజెక్టు జిల్లా కేకాక మొత్తం తెలంగాణానికే గుండెలాంటిదనీ అదియెంతో లాభదాయకమైనదనీ నిజంగా అది రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రథమదశలోనే చేపట్టవలసి ఉన్నప్పటికీ ఆ అవకాశం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు లభించిందనీ శ్రీ జె.వి. నరసింగరావు అన్నారు. రెండవ దశలోనో, మూడవపంచవర్షప్రణాళిక లోనో తప్పకుండా పోచంపాడు ప్రాజెక్టు నిర్మించుకుందాం. కేంద్రం దానినిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేసింది. 5 లక్షల ఎకరాలు సాగుకాగల ప్రాజెక్టునిర్మాణం జరగక పోవడము పెద్దలోపమే అనికూడా ఆయన వెల్లడించారు.

ప్రభుత్వ దృష్టిలోలేని అభివృద్ధి పథాల్ని శాంతియుతంగా ప్రభుత్వానికి తెలుపాల్సిందిగా ఆయన కోరారు.

ఉదయం, సాయంకాలం జరిగిన ఇరిగేషన్ మహాసభలో వేయిమందికి పైగా పాల్గొన్నారు శ్రీ యు తులు జలగం వెంగళరావు, శ్రీ శీలం సిద్దారెడ్డి (ఎం.ఎల్.సి), శ్రీ కొలిపాక కిషన్ రావు, శ్రీ కె.యల్. నరసింహారావు (ఎం.ఎల్.ఏ), శ్రీ ఎన్. పెద్దన్న (ఎం.ఎల్.ఏ) శ్రీ చిరావూరి లక్ష్మీనర్సయ్య, శ్రీ పెరవల్లి వెంకట రమణయ్య మొదలగువారు ప్రసంగించారు

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఆగమన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ సంఘం పక్షముగా కార్యకర్తల సమావేశం యీ నెల 12న ఏర్పాటు చేయబడింది. జిల్లాలోని పలుప్రాంతాలనుంచి దాదాపు రెండువందలకు పైగా కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు.

ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టుల హింసాచర్యలు, అవినీతి, అట్టహాసాలు విపరీతంగా సాగుతున్నవనీ, ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వంతో సంప్రదించి కార్యకర్తలకు ప్రాణాపాయం జరగకుండా చూడాలని శ్రీ వెంగళరావు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల్ని కోరారు.

శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ ఎగువ సభల ఎన్నికల కారణంగా తాను ఈజిల్లాకు క్రితంలో రాలేక పోయానన్నారు. తోటి కార్యకర్తలతో సంప్రదించి రాష్ట్రం అంతటా పర్యటించి అక్కడి కార్యకర్తలతో ప్రత్యక్ష సంబంధాన్ని కల్పించుకొని పరిస్థితులను కూలంకషంగా చర్చించుకున్నట్లయితే ఆ అనుభవాలను పురస్కరించుకొని తగినచర్యలను గైకొనవచ్చుననే ఉద్దేశ్యం కలిగి అలా జిల్లా కొకరిని పంపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిస్టుల అక్రమ అట్టహాసాలకు జంకవద్దనీ, వారెన్ని పాట్లుపడ్డా ప్రజా తంత్ర వ్యవస్థలో ఒకకాంగ్రెస్ మాత్రమేనిలుస్తుందనీ ప్రజలు కమ్యూనిజాన్ని మనదేశంలోఏనాడూ ఆదరించరనీ శ్రీ రంగారెడ్డి అన్నారు- కార్యకర్తలు ప్రజానీకంతో నిత్య సంబంధం కలిగి వుండాలి- స్థానిక సమస్యల్ని పరిష్కరించుకోవడంకంటే వారికి వేరే కార్యక్రమంలేదు- కార్యక్రమం ఏ 'ప్రదేశ్‌నుంచో, ఎ- ఐ- సి- సి- నుంచో వస్తుందనుకో కూడదు- బహిరంగ సభలు, ఉపన్యాసాలవల్ల ప్రయోజనంలేదు అని కూడా ఆయన కార్యకర్తలకు సూచించారు-

కాంగ్రెసు ప్రస్తుత నియమావళిని, కార్యక్రమాలను, ఉద్దేశాలనూ ప్రచారం చేయడానికి సాహిత్యశాఖను తెరిచామని ఆయన చెప్పారు-

శ్రీ కె- సుదర్శన్, (ఎం-ఎల్-ఏ) శ్రీ శీలం సిద్దారెడ్డి (ఎం-ఎల్-సి-) శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఎం- ఎల్-ఏ-) శ్రీ మచ్చా వెంకట్రామయ్య తదితరులుఉపన్యసించారు.

ఖమ్మం-వరంగల్ బస్సులు

ఖమ్మంనుంచి వరంగల్ వెళ్లే బస్సు వేళలు ఖమ్మం తాలూకా కుభవీడు, జల్లేపల్లి, పాతర్లపాడు, పిండిపోలు, తిర్మలాయపాలెం, కొక్కిరేణి గ్రామాల ప్రజలకు ఆఫీసు పైంకుగాని ఉదయం రైలుబండ్లకుగాని పోయే అవకాశం లేనందున ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా వున్నది- కాబట్టి అబ్బాయిపాలెం బంగళావరకు వైటు హాల్టు ప్రత్యేకముగా బస్సు వేయుటకు తగిన యేర్పాటుచేసినచో ప్రజలకు చాలా సౌకర్యముగా వుండును- ఈ విషయంలో తల్లంపాడు మండల కాంగ్రెసు కమిటి ప్రభుత్వానికి రిప్రజెంటు చేయడం జరిగింది- కావున ప్రభుత్వం దృష్టికి ఇందుముఖంగా విజ్ఞప్తిచేయడం జరుగుతున్నది- [మావి-]

డోర్నకల్ పురపాలక సంఘానికి ఋణం

ఇప్పించడానికి రాష్ట్ర స్థానిక స్వపరిపాలన మంత్రి అంగీకారం

డోర్నకల్, అక్టో 18

డోర్నకల్ పురపాలక సంఘం వారు డోర్నకల్‌లో రైల్వే గేటు నుండి మహాత్మాగాంధీ విగ్రహము వరకు సిమెంటురోడ్డు నిర్మాణం చేయదలచి అందుకు 14వేల రూపాయలు అప్పు యిప్పించవలసినదిగా కోరుతూ తీర్మానించినారు. పురపాలక సంఘం పక్షాన అధ్యక్షులు శ్రీ గండి సత్యనారాయణ, స్థానిక శాసన సభ్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి జిల్లాకు సంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ రావూరి వీరయ్య ఇటీవలస్థానికసంస్థల శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్యను కలసి డోర్నకల్ పురపాలక సంఘానికి సిమెంటురోడ్డు నిర్మాణానికి 14 వేల రూపాయలు అప్పు 1958-59 సంవత్సర ప్రభుత్వ బడ్జెటునుండి ఇప్పించాలని కోరినారు. అందుకు మంత్రి అంగీకరించి అవసరచర్య తీసుకోవాలని తత్సంబంధాధికారులను ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే బియ్యం డిమాండు ఉంది

అటువంటప్పుడు కేంద్రం సేకరించడం అనవసరచర్య అని శ్రీ తిమ్మారెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 18

దక్షిణాహార మండలంలోని కేరళ తదితర రాష్ట్రాల్లోని మార్కెట్లలో బియ్యం ధర ఆంధ్రప్రదేశ్ సర్కార్ జిల్లాలు నాల్గింటిలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరకన్న బస్తాకు 10-12 రూపాయలు ఎక్కువగా ఉన్నదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి- తిమ్మారెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైతుకు, మిల్లరుకు, కొనుగోలుదారుకు ఎదురౌతున్న సమస్యలన్నింటినీ వివరంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాహారమంత్రి శ్రీ ఎ- పి. జైన్‌కు తెలియజరచగలదనీ కూడా ఆయన పేర్కొన్నారు-

శ్రీ జైన్ వచ్చేవారం హైదరాబాద్ వస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నే బియ్యానికి డిమాండు ఉంటున్నప్పుడు కేంద్రం ఇక్కడ ధాన్యాన్ని- బియ్యాన్ని సేకరించడం అనవసరమని శ్రీ తిమ్మారెడ్డి అభిప్రాయం వెల్లడించారు. దక్షిణాదిలో కొరత ప్రాంతాలకు బియ్యం అందజేయడానికి అనువుగా ఉత్తరాదికి బియ్యం ఎగుమతినినిషేధించడానికే దక్షిణాహార మండలం ఏర్పాటైందికదా అని ఆయన ప్రశ్నించారు.

లెబనాన్ నూతన మంత్రి మండలి

బీరుట్, అక్టోబర్ 18

లెబనాన్ ప్రధాని రషీద్ కరామి ఏర్పాటుచేసిన నలుగురు సభ్యుల మంత్రి మండలి పట్ల లెబనాన్ పార్లమెంటు ఏకగ్రీవంగా విశ్వాసాన్ని ప్రదర్శించినది.

ప్రధాని కరామి తమ ప్రభుత్వ భవిష్యత్ విధానం ఎలా ఉండగలదో ఒక ప్రకటనచేస్తూ దేశ స్వాతంత్ర్యాన్ని సంఘటితం చేయడానికి ఈ నెలాఖరులోగా విదేశీ సైన్యాలనన్నింటిని ఉపసంహరింప చేయడానికి తాము పూనుకోగలమని వివరించారు.

ఇంకా వీరు తమ ప్రభుత్వం తటస్థ విధానాన్ని అనుసరించగలదని అరబ్ రాజ్యాలతో సన్నిహిత సంబంధాల పెంపొందించుకోగలదని తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 18

నవంబర్ 20 నుండి డిసెంబర్ 25 వరకు వరంగల్ లో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం హైదరాబాదు ఆధ్వర్యంలో వ్యవసాయక పారిశ్రామిక ప్రదర్శనం జరుగగలదు.

పంచవ్యాప్తంగా వ్యవసాయ పరిశోధనలు

అమెరికా పథకం

వాషింగ్‌టన్, అక్టోబర్ 18

అమెరికా మిగులు ధాన్యాన్ని ఇతర దేశాలలో అమ్మగా వచ్చే విదేశ ద్రవ్యంలో కొంత భాగాన్ని ఆయాదేశాల వ్యవసాయ పరిశోధనలలో వాటితో చేయికలపటానికి ప్రత్యేకించాలని అమెరికా వ్యవసాయ శాఖ యోచిస్తున్నది.

గత మంగళవారం నాడు వ్యవసాయశాఖ ఈ పథకం ప్రకటించింది. వ్యవసాయ దినుసుల వినియోగం, వ్యవసాయోత్పత్తి, మార్కెటింగ్, అటవీ సంపద- ఈ నాలుగు రంగాలలో విదేశ శాస్త్రవేత్తలు విదేశ సంస్థలలో పరిశోధన జరపాలని ఈ పథకం కోరుతున్నది.

ఈ పథకం క్రింద మధ్యప్రాచ్యం, ఐరోపా దేశాలలో జరిగే కార్యక్రమాలపర్యవేక్షణకు రోమ్‌నగరంలో ఒక కార్యాలయం ఏర్పాటు చేస్తారు.

ఇటువంటి పరిశోధన కార్యక్రమాలను ఆమోదించటంలో ఆయా దేశాల ప్రభుత్వాల అభిప్రాయాన్ని గురించి తెలుసుకోటానికి మూడు జట్టులుగా తన శాస్త్రవేత్తలను పంపాలని వ్యవసాయ శాఖ యోచిస్తున్నది ఐరోపా, మధ్యప్రాచ్యం, దూరప్రాచ్యాలలో ఈ సర్వే ఈ సంవత్సరం అంతానికి పూర్తవుతుందనుకొంటున్నారు.

ఇట్లా అదనపు పంటలు అమ్మగా వచ్చిన దానిలో 66,50,000 డాలర్ల నిధిని బ్రిటన్, ఫిన్లాండ్, ఇటలీ, ఇజ్రేల్ దేశాలకు కేటాయించటం జరిగింది. ఇదిగాక భారతదేశం, ఇండోనీషియా, పాకిస్తాన్, ఫిన్లండ్ యుగోస్లావియా, పోలెండు, ఇజ్రేల్, థిలీ గేశాలకు మరి 39 లక్షలడాలర్లు కేటాయించబడింది.

ఈ కార్యక్రమం ఇతర దేశాలకు కూడా విస్తరించ బడవచ్చునట.

పాకిస్తాన్‌లో లియాకత్ అలీఖాన్ 7 వ వర్ధంతి

కరాచీ, అక్టో 17

లియాకత్ అలీఖాన్ 7 వ వర్ధంతి నేడు పాకిస్తాన్ అంతటా జరపబడింది. ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. కరాచీలో బేగం ఇస్కందర్ మీర్జా రు. 25 లక్షలతో నిర్మించబడిన లియాకత్ అలీఖాన్ స్మారక ఆసుపత్రి ప్రారంభోత్సవం చేసింది.

హక్ చౌదరి విడుదల

ఢాకా, అక్టో 16. తూర్పుపాకిస్తాన్ మార్షల్‌లా అధికారులచే గతవారములో అరెస్టు చేయబడిన మాజీ మంత్రి హామిదుల్‌హక్ చౌదరిని నేడు జామీనుపై విడుదల చేశారు. ఈయనపై బ్లాక్‌మార్కెటింగ్ నేరాలు ఆరోపించబడినవి.

నూర్పు పాకిస్తాన్ గవర్నర్ నేడు నాల్గు మార్షల్‌లా నియమాలను ప్రకటించారు.

గులాంఅబ్బాస్ విడుదల

రావల్పిండి. అక్టో 16. కాశ్మీర్ విమోచనోద్యమ నాయకుడు చౌదరి గులాంఅబ్బాస్‌నుమరి ఏడుగురినీ నిన్న విడుదలచేశారు. కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించారనే నేరం వారిపై మోపబడింది.

సుహ్రావర్దీ వ్యవహారం

న్యూఢిల్లీ, అక్టో 16. పాకిస్తాన్ మాజీప్రధాని సుహ్రావర్ది పాకిస్తాన్‌లో సైనికపాలన ప్రవేశ పెట్టబడిన తరువాత కరాచీ నుండి వెళ్ళిపోగోరి విమానాశ్రయానికి వచ్చినా, అతనిని దేశం విడిచి వెళ్ళవద్దనిచెప్పి మార్షల్‌లా నియమం క్రింద నిలిపివేసినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

రాముడే మన జాతీయ నాయకుడు

సూర్యాపేట విద్యార్థుల సభలో శ్రీ అయ్యదేవర అభిభాషణ

సూర్యాపేట, అక్టో 18

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు యీ నెల మొదటి వారంలో నందిగామనుండి హైదరాబాదు వెళ్ళునూ విశ్రాంతికై సూర్యాపేటలో కొద్ది సమయం నిలిచారు. ఆ సందర్భమున వారు స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ భానుమూర్తి అభ్యర్థనపై హైస్కూలు భవనమునకువెళ్ళి దర్శించినారు.

వారు బాల్యంలో ఎలా ఉద్యమాలలో పాల్గొన్నది వివరిస్తూ "ఇప్పుడు వివాదముల కాలంపోయింది. దేశాన్ని ప్రేమించాలి. మనదేశం జర్మనీలేదా జపాన్ కాదుమనానాయకుడు రాముడు ఆ చంద్రశేఖరార్కము అతను నాయకుడు-అతను అరణ్యంలో ఉండి ఆర్యధర్మాన్ని పాలించాడు అరణ్యంలో క్లేశం అనుభవించి అశోక వనంలో విలపించిన సీత మనమాత. వారి పలె శాంతి సౌజన్యాలను అలవరచుకోవాలి. మంచి నడవడి అలవరచుకోవాలి. మీ శక్తి పొమ్మన్నముల పెంచుకోవాలి. మీ ఆచార్యులు మిమ్ము మంచి పౌరులనుగా తీర్చి దిద్దుతారు. మీ పైనే మాకుఆశ. భారత భవిష్యత్తు మీపై ఆధారపడియున్నది" అని సందేశం ఇచ్చారు. (ఒ. వి.)

ఆంధ్రప్రదేశ్ ద్వితీయ నాటికల పోటీలు

పామర్రు, అక్టో 18

పామర్రు లలిత కళా సమితి తరపున ఆంధ్రప్రదేశ్ ద్వితీయ నాటికల పోటీలు జనవరి మొదటి వారములో జరుగును. పోటీలలో పాల్గొనదలంచు సమాజములవారుదరఖాస్తులనుప్రవేశరుసుము 15 రూపాయలను నవంబరు 25 వ తేదీలోపల [బహుమతి పొందిన వారు పాల్గొనరాదు]-

కోగంటి దుర్గా మల్లికార్జునరావు లలిత కళా సమితికార్యదర్శి పామర్రు గుడివాడ తాలూకా చిరునామాకు పంపవలెను-

19వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్
1959 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు
టెండరు నోటీసు
దిగువ చూపబడిన పనులకు విడిగా టెండర్లు కోరబడుచున్నవి. నిర్ణీత టెండరు ఫారములు రు. 1/- చెల్లించిన ఎగ్జిబిషన్ ఆఫీసు, ముకరం జాహీ రోడ్, హైదరాబాదు వారినుండి పొందవచ్చును.
1. తాత్కాలికముగా ఎలక్ట్రిక్ ఏర్పాట్లు (లైసెన్సు పొందిన కంట్రాక్టర్లు మాత్రమే)
2. తాత్కాలికముగా మైక్రోఫోన్ ఏర్పాట్లు
3. తాత్కాలికముగా తట్టి మరియు తెరాళ్ళతో స్టాల్స్ నిర్మించుట.
4. కంకర సప్లయి.
టెండర్లు 31-10-1958 సా. 5-0 గం. అందజేయవలెను.

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
వి. బాలయ్య అండ్ సన్స్
బేగంబజార్ రోడ్, హైదరాబాదు. ఎ.బి.
ఫోన్: 2480

FOR
FIRST CLASS DRY CLEANING
Fashions
ELECTRIC
DRY-CLEANERS

దసరా, దీపావళి అమ్మకమునకు
ప్రత్యేక నవీన సాలుకుపచ్చినవి
గమనిక. మాదుకాణమునకుబాందలులేవు
ESTD 1914
అన్నిగ్రామాల కొత్తరఘుల చేనేత చీరలు
నీలకంఠంనర్సిములు
చేనేత బట్టల దుకాణం
సుల్తాన్ బజారు (ఫోన్: 4907) హైదరాబాద్. ఆంధ్ర
నేడు మాషాపు తెరిచి ఉండును.

వైద్యకళాశాల క్రొత్తభవనం

1961 62 వరకు తయారు

హైద్రాబాదు, అక్టో 17

రు. 60లక్షలతో నిర్మించబడుచున్న ఉస్మానియా వైద్యకళాశాల నూతన భవనం 1961-62 విద్యా సంవత్సర ప్రారంభం వరకు తయారు కాగలదు

నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్స్ కళాశాల విద్యార్థి సంఘానికి పారంభోత్సవంచేస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హైద్రాబాదులాంటి పెద్దనగరానికి ప్రస్తుతంగల వైద్యకళాశాల భవనం తగినట్లుగాలేదని అభిప్రాయపడినారు.

వరంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు కేంద్రం అంగీకరించినదని వచ్చే విద్యా సంవత్సరంనుండి ఇది ప్రారంభం కావచ్చునని మంత్రి ఆశించారు. ప్రభుత్వం తెలంగాణాలో వైద్య మరియు విద్యా సౌకర్యాల పెంపొందించ కృతనిశ్చయమై ఉన్నదన్నారు.

.....

గ్రామీణసేవా డిప్లొమాకు పరిగణన

న్యూఢిల్లీ, అక్టో 18

కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను ఎన్నుకునేసందర్భంలో గ్రామీణ ఉన్నతవిద్యా జాతీయమండలి యిస్తున్న గ్రామసేవా డిప్లొమాను పరిగణన పొందిన యూనివర్సిటీల జాబితాకు మొదటిదిగ్రీకి సమానమైనదిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించడానికి నిశ్చయించింది. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషనుతో సంప్రతించిన మీదట ఈ నిర్ణయం తీసుకోబడింది. ప్రథమతః 1963 నవంబరు 9వ తేదీవరకు ఈ పరిగణన అమలులో వుంటుంది.

వైద్య, సాంఘిక సేవా శిక్షణ పరీక్షలు

హైద్రాబాద్, అక్టో 18

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో 1958 సెప్టెంబర్ నెలలో జరిగిన వైద్య, సాంఘిక సేవా శిక్షణ పరీక్షలో కృతార్థులైన అభ్యర్థుల వివరాలు:

1. శ్రీ డి జగన్నాథరావు. ప్రథమశ్రేణి 2. మిస్ కమలా సెబాస్టిన్, బి ఎ. ద్వితీయశ్రేణి, 3 మిసెస్ అబేదా బీగం ఖురేషీ. బి.ఎ. తృతీయశ్రేణి. 4 మిస్ సుల్తాన్ జోహాన్ బి. ఎ. బాల్గవ శ్రేణి, 5. మిసెస్ మనుజా కృపాదాసు బదవశ్రేణి. 6. మిస్ బిల్ ఖుస్ హుసేన్ ఆరవ శ్రేణి, 7. మిస్ గోహరున్నీసా పడవ శ్రేణి.

.....

రేడియోలో "ఒపేరా"

అక్టోబరు 22 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ఉదయశంకర్ భట్ వ్రాసిన ఆయోధ్యకాండ- అనే ఒపేరా ఢిల్లీ నుండి హైద్రాబాదు ఆకాశవాణి కేంద్రం ద్వారా రికార్డు అగుచుంది. హైద్రాబాదు ఎ, బి లనుండి యీ కార్యక్రమం వినవచ్చు.

శ్రీ వత్స ప్రొడక్టు

కడో మాల్ట్

కాడ్‌లివర్ ఆయిల్‌తో కూడిన మాల్ట్.

ఎ అండ్ డి విటమినుల కలయికతో తయారుచేయబడిన దివ్యౌషధము. మధురమైన కార్బొహైడ్రేట్స్ మరియు ప్రొటెయిన్స్ సమపాళ్ళలో కలియబడియున్నవి.

పసిబిడ్డలకు పుష్టికరమైన ఆహారమును యిచ్చునుగర్భిణీ స్త్రీలకు మరియు అనారోగ్యముగా నున్నప్పుడు మంచి పుష్టినిచ్చి, పరిపూర్ణ ఆరోగ్యమును చేకూర్చును.

హైద్రాబాద్ రాష్ట్రమంతటికి ఏజంట్లు:

ఆంధ్రా కెమికల్ సప్లయిస్,

బి.జి స్టేషన్ రోడ్ (ఆబిడ్స్)

హైద్రాబాద్ (ఎ. పి)

కావలెను

పావర్‌లూమ్‌కు పార్టుటైమ్ ఏజంట్లు కావలెను

వివరములకు మరియు ఉచిత నమూనాలకు వ్రాయండి:-

Girson Knitting Works

Ludhiana (16)

విళంబి సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి ఉ 7-48 పూర్వాషాఢ ఉ 9-10 సా. వ 6-20 ము: 6-58 వరకు (శాలివాహన శకము: 27-7-1880) 1958 అక్టోబర్ 19 ఆదివారము.

విళంబి సం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి ఉ 7-37 ఉత్తరాషాఢ ఉ 9-40 వ 1-52 మొ: 8-33 వరకు (శాలివాహన శకము: 28-7-1880) 1958 అక్టోబర్ 20 సోమవారము.

విద్యాబోధన

"క్రొత్త తరానికి అవసరమైన విద్యావిధానం పాత తరంవారి చేతుల్లోనేఉండిపోతుంది. కనుక పాత తరం క్రొత్త తరానికి విద్యను గరపవలసి ఉంటుంది. ఈ శిక్షకులు గతకాలానికి చెందినవారే అయినా, వీరి చేతులలోఉండే విద్యార్థులు నవయుగ నిర్మాతలు. కనుక శిక్షకులు నవయుగానికి అనురూపంగా జ్ఞాన విజ్ఞాన విషయాలను బోధించవలసి ఉంటుంది".

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 అక్టోబర్ 19

ఆదివారము

సహకార కార్యకర్తల యోగ్యతలు

ఈవారము హైదరాబాదు కేంద్ర సహకార సంఘము యొక్క నూతన భవనానికి ప్రారంభోత్సవము జరిగినది. ఈ సందర్భమున సహకార ఉద్యమ స్వరూపమును గూర్చియు, ఉద్యమ వ్యాప్తి ఆవశ్యకతను గూర్చియు ప్రముఖులైనవారు ప్రసంగించారు. ముఖ్యమంత్రిగారు యీ భవనమునకు ప్రారంభోత్సవము గావించుచు, అనధికారులైనవారు యీ ఉద్యమములో యెక్కువగా పాల్గొనవలెననియు, తగిన శిక్షణ వీరికి లభించవలెననియు, దేశశ్రేయస్సుకు సహకారోద్యమ వ్యాప్తి అత్యవసరమనియు ఉద్ఘాటించినారు. ఈ ఉద్ఘాటనతో యెవరికిని యెట్టి అభిప్రాయభేదము ఉండజాలదు. కాని గడచిన కొన్ని సంవత్సరాలలో మన సహకారోద్యమము తగిన వీలుగా విజయవంతము కాలేదని ఒప్పుకొనక తప్పదు. ఇందుకు కారణాలను అన్వేషించి, సహకార రంగములో తగిన సంస్కరణలను ప్రవేశపెట్టుట మిక్కిలి అవసరము.

సహకార సంస్థలలో పెద్ద మొత్తాలతో వ్యవహారాలను నడుపవలసియుండును. ఈ పెద్ద మొత్తాలకు సంబంధించినంతవరకు ఒక విధమైన ద్రవ్యాకర్షణ యున్నట్లు భావింపబడుచున్నది. ద్రవ్యాకర్షణ చేత రంగములోనికి దిగిన కార్యకర్తల వలన యెక్కువ ప్రయోజనము ఉండజాలదు. సహకార సంస్థలలో అక్షరజ్ఞానులు దుర్వినియోగమైన సిద్ధాంతాలు కొన్ని మనయెదుట కనుపించుచున్నవి. ద్రవ్యము సద్వినియోగమగునట్లు చూడవలసిన బాధ్యత సహకారోద్యమ కార్యకర్తలమీద కలదు. ఇది అన్నిటికన్న ముఖ్యమైనది; కేవలము డబ్బు ఆకర్షణచేత రంగములోనికి దిగినచో, ఉద్యమానికి అపకారము మాత్రమే జరుగగలదు. సహకార సంస్థల లెక్కలు చక్కగా వ్రాయబడి, ప్రతి సంవత్సరము పరిశీలింపబడుట మిక్కిలి అవసరము. సహకార సంస్థలలో నియమావళి ప్రకారము ఎన్నికలు సక్రమముగా జరిగి, ప్రజాస్వామ్యయుతముగా సంస్థలు నిర్వహింపబడుట అవసరము. ఈ దృష్టితో మన సహకార సంస్థలను పరిశీలించి, వాని అభివృద్ధికి తగిన యేర్పాటులు గావించుట ప్రధాన కర్తవ్యము. ఈ సందర్భమున సహకారశాఖ రిజిస్ట్రారు కార్యాలయము బాధ్యత తెలిసి, కర్తవ్యమును నెరవేర్చుట మిక్కిలి ప్రధానమైన ఆవశ్యకత. సహకారోద్యమ కార్యకర్తలకు, అన్నిటికన్న మిన్నగా చిత్తశుద్ధితో గూడిన విశ్వాసము, నిజాయతి, సత్‌శీలము మొదలైన యోగ్యతలు అవసరము. ఈ యోగ్యతలు లోపించినచో, ఇతర అర్హతలన్నియును బూడిదలో బోసిన పన్నీరు వలె వ్యర్థమై, ఉద్యమానికి హాని కలుగగలదు.

విద్యాసంస్థలలో మతప్రచారము

విద్యాసంస్థలలో ఒక ప్రత్యేక మత ప్రచారము గావించు పద్ధతి అభిలషణీయము కాజాలదు. చిన్న వయసు గల బాలబాలికల లేత మనస్సులలో సంస్థల నిర్వాహకులు తమకు అభిమానాస్పదమైన మత ప్రబోధము గావించు విధానము సమంజసము కాజాలదు. ఈ విషయమై మొన్నటి మా పత్రికలో ఒక లేఖ ప్రకటితమైనది. ఆ లేఖ ప్రకారము హైదరాబాదు నగరములోని కొన్ని విద్యాసంస్థలలో క్రైస్తవ మత ప్రచారము గావించుట జరుగుచున్నదనియు అది పిల్లల తల్లిదండ్రులకు ఇష్టముగా నుండుట లేదనియు తెలియజేయబడినది. విద్యాసంస్థలను మత ప్రచారానికి వినియోగించుకొను పద్ధతి సరియైనది కాజాలదు. మత ప్రచారము కావలసినచో ఇతర వేదికలనుండి చేసికొనవచ్చును. కాని పాఠశాలలకు విద్యాభ్యాసము కొరకు వచ్చిన బాలబాలికలను యీ ప్రచారానికి గురిచేయు పద్ధతి మంచిది కాదు. ప్రభుత్వము నుండి యీ పాఠశాలలకు ఆర్థిక సహకారము లభించుచున్నది. ఈ పాఠశాలలలో అన్ని మతాల పిల్లలు విద్యాభ్యాసము గావించుచున్నారు. ఇటువంటి పరిస్థితులలో యీ పిల్లలలో ప్రత్యేక మత ప్రచారము గావించి, ఆ మత ఆచారాలను పాటించవలెనని వారిని నిర్బంధించుట సరియైన పద్ధతి కాదు. ఈ సంస్థలు ఇటువంటి మతప్రచారమునకు తమ తరగతులను ఉపయోగించు పద్ధతికి స్వస్తి చెప్పవలెను. ప్రభుత్వ విద్యాశాఖ యీ విషయమై పరిశీలించి తగిన యేర్పాటు చేయవలెను.

సర్వోదయ, సోషలిజం, ప్రజాస్వామ్యం అనేఅంశాలపై ఇంగ్లీషులో ఒక గోష్ఠి నేటిరాత్రి 7 గంటలకు లింగంపల్లిలోని నృపతుంగ హైస్కూలు హాలులో జరుగుతుంది డా॥ మేల్‌కోటె, శ్రీ గోపాలరావు ఎక్బోటె ప్రభృతులు పాల్గొంటారు.

నల్గొండలో హరిజన విద్యార్థి వసతి గృహానికి పారంభోత్సవమును కావించిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విద్యార్థులతో ముచ్చటిస్తున్న దృశ్యం

ప్రభుత్వ కళాశాలల వెనుకపాటు

లెక్చరర్లకు చదువు చెప్పడంమీద శ్రద్ధ ఉండడంలేదని ముఖ్యమంత్రి విమర్శ

నల్గొండ, అక్టో 18

నల్లగొండలో నిర్మింపబడిన హరిజన విద్యార్థి వసతి గృహమునకు ప్రారంభోత్సవముచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హరిజనులు ఆర్థికంగా, సాంఘికంగా చాలా వెనుకబడినారనీ, వీరిని అన్నివర్గాలతోసమానముగా తీసుకు రావడానికి ప్రభుత్వము చేయుచున్న కృషిని సద్వినియోగపరచుకోవాలనీ అన్నివసతులు ప్రభుత్వము కల్పిస్తున్నందుకు హరిజన విద్యార్థి అన్ని రంగాలలో తప్పకముందు ఉండాలనీ ఉద్బోధించారు. వసతి గృహము ఎక్కువమంది ఉండేవీలుగా లేకుంటే భవనము ముందు వృక్షములు పెంచి వాటి నీడలలో చదువులు సాగించిన వసతి సౌకర్యములు కలుగుతూ తరతరాలుగా పేరుకలిగి ఉంటుందనీ ఆయనసూచించారు ఈహరిజనవిద్యార్థి వసతిగృహములో కేవలము హరిజనులకేకాక ఇతర వర్గాలవారికి కూడా అవకాశం ఇస్తే విద్యార్థులలో కులమత విచక్షణలేకుండా వారియందు సఖీభావము యేర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వెల్లడించారు.

నాగార్జున కళాశాల నూతన భవనంలో

విద్యామంత్రి ప్రస్తుతము నిర్మాణములో నున్న నాగార్జున కళాశాలను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఎస్.బి.సి. పట్టాభిరామారావు ప్లానింగుమంత్రి శ్రీ వి.వి. రాజు సందర్శించినారు. తరువాత నాగార్జున కళాశాలను ప్రభుత్వము స్వాధీనము చేసుకున్న సందర్భంగా యేర్పరచబడిన బహిరంగ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు అధ్యక్షత వహించారు కళాశాల సమితి తరపున శ్రీ పులిజాల రంగారావు సన్మాన పత్రము కళాశాల నివేదికను అందజేశారు.

కళాశాలను ప్రభుత్వము స్వాధీనపరచుకొన్నంత మాత్రాన కళాశాల సమితివారు తమ కృషిని నిలిపివేయనక్కరలేదనీ, కళాశాల విద్యార్థులకు వసతిగృహము నొకదానిని విశాలాలు సేకరించి నిర్మించవలసిన బాధ్యతను వారు నెరవేర్చాలనీ ముఖ్యమంత్రి సూచించారు. వసతి గృహము లేని కళాశాల నిరర్థకము. విద్యార్థి కళాశాలలో ఎంత విద్య నేర్చుకుంటాడో వసతి గృహములో దాదాపు అంత క్రమశిక్షణ నేర్చుకుంటాడని ఆయన అన్నారు.

ప్రభుత్వ కళాశాలలకంటె ప్రయివేటు కళాశాలలు చాలా బాగా పనిచేస్తున్నవని, అలా జరగడానికి కారణము కొంత లెక్చరర్ల పయిననే ఉన్నదని ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు కేవలము ప్రమోషన్లకు, తజానీలాలకు మాపించుచున్న శ్రద్ధవిద్యాబోధనల్లో కనబరుచుటలేదని లెక్చరర్లు విద్యాబోధనే తమ ధ్యేయంగా తలంచి పనిచేసిన ప్రతి ప్రభుత్వ కళాశాల కూడా ప్రయివేటు కళాశాలలవలె ప్రఖ్యాతి చెందవచ్చునని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

పిమ్మట ముఖ్యమంత్రి నల్లగొండ "రామగిరి దేవాలయము" వారు నిర్వహించిన సంస్కృత పరీక్ష జయపత్రములను అందజేశారు. విద్యాశాఖామాత్యులు శ్రీ పట్టాభి రామారావు మాట్లాడుతూ నందికొండలో నిర్మించబడుతున్న ప్రాజెక్టు కేవలము వ్యవసాయమునకేగాక పరిశ్రమలకుకూడా ఉపయోగపడుతుందనీ అతిత్వరలోనే నల్లగొండ పారిశ్రామిక ప్రదేశముగా మారుతుందనీ అన్నారు. నల్లగొండ ప్రజలకు విద్యుచ్ఛక్తి విరివిగా వాడుకునే అవకాశము లభించగలదనీ కూడా ప్రస్తావించారు. కళాశాల నిర్మాణానికి కృషిచేయుచున్న పెద్దలను పూలమాలలతో ఆయన సత్కరించారు.

ఇక్కడ జరిగిన జిల్లా సెకండ్ లెవెల్ సెమినార్‌కు ప్రణాళికాశాఖామంత్రి శ్రీ వి.వి. రాజు అధ్యక్షత వహించినారు. జిల్లా కలెక్టర్ శ్రీ శ్రవణకుమారు స్వాగతోపన్యాసం యిచ్చినారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభుత్వము తలపెట్టిన పనికంటె ప్రజలు తలపెట్టిన పని చాలా చురుకుగా సాగుతుందనీ కమ్యూనిటీ డెవలప్‌మెంటులో ఆంధ్రప్రదేశ్ చాలా ముందంజవేసినదనీ ప్రజానహకారం ఈ పనిలో చాలా అవసరమనీ అన్నారు.

విదేశాలలో ప్రజాస్వామ్యం పడిపోయి నియంతృత్వ పరిపాలన సాగుతున్న పరిస్థితులను గమనిస్తూ ప్రజలు యిటువంటి ప్రమాదాలు మన దేశంలో సంభవించకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

మంత్రి శ్రీ వి.వి. రాజు ఉపన్యసిస్తూ ప్రతిగ్రామంలో బావులు లేవో అక్కడ ఆ లోపమును ప్రజా సహకారంతో పూర్తిచేయాలనీ తమ దేశాభ్యున్నతియే తమ ధ్యేయంగా తలచి ప్రజలు సహకారంతో కృషిచేయాలనీ అన్నారు. ఈ కమ్యూనిటీ డెవలప్‌మెంటులో పంచాయతీ బోర్డులు చాలా అవసరమని దీనికి శిక్షణ పొందినపంచాయతీబోర్డుఅధ్యక్షులు కావాలని వారికి అనధికారుల ద్వారా శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపాయ.

తర్వాత నల్లగొండ ఉన్నత పాఠశాలావరణలో ఏర్పరచబడిన సెకండ్ డిస్ట్రిక్టు లెవల్ సెమినార్ ఎగ్జిబిషన్‌కు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసినారు.

సంజీవినగర్ కాలనీ

నల్లగొండ తాలూకా చిట్యాల గ్రామంలో ఈనెల 14వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సాంఘిక సంక్షేమశాఖవారిచే నిర్మింపబడిన హరిజన కాలనీ [సంజీవినగర్] కు ప్రారంభోత్సవముచేసినారు ముఖ్యమంత్రికి పోలీసుబృందంగౌరవ వందనము సమర్పించారు.

తర్వాత బహిరంగ సమావేశము యేర్పాటుచేయబడినది. సమావేశమునకు ఆంధ్రప్రదేశు స్థానిక స్వపరిపాలనశాఖామాత్యులు శ్రీ డి సంజీవయ్య అధ్యక్షత వహించారు, సమావేశంలో మంత్రులు శ్రీ వల్లూరి బసవరాజు శ్రీ ఎస్-బి-పి- పట్టాభి రామారావు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ చంద్రశేఖర్ పాల్గొనినారు.

పూర్వకాలంనుండి అవరిశుభ్రంగా ఉంటారనిఒకవాడుకగలదీప్రజలంతా ఇప్పుడు ఆవాడుకనురూపుమాపుకొనే అవకాశం కలిగినందుకు దానిని వినియోగించుకొని జీవితాలను సుఖంగా గడుపుకోవలసిందిగా కోరుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు-

ఈ గ్రామంలో నిర్మించిన విధంగా అన్ని గ్రామాలలో కాలనీలు నిర్మించాలంటే ప్రభుత్వమునకు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులున్నాయనీ, కనుక ప్రజలు శ్రమదానాన్ని చేస్తే ప్రభుత్వం కొంతవరకు సహాయ పడగలదనీ ముఖ్యమంత్రి తెలిపారు. అతిత్వరగా ఈ గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మించుకొనగలరని ఆయన ఆశించారు.

[మా- వి-]

అల్జీరియా ఎన్నికలు వాయిదా

ప్యారిస్, అక్టో 18

అల్జీరియాలో నవంబరు 23న జరుగవలసిఉన్న జనరల్ ఎన్నికలు మరో వారం రోజులు వాయిదా వేస్తూ అధికార ప్రకటన వెల్వడింది.

వర్జీనియా సిగరెట్టు పొగాకు

నాణ్యత వృద్ధిచేయుటకు ముఖ్య సూచనలు

వర్జీనియా పొగాకు సుమారుముప్పదేండ్లకు పూర్వము గుంటూరు జిల్లాలో కొద్ది ఎకరములలో సాగుచేయబడి క్రమేణ కృష్ణా ఉభయ గోదావరిజిల్లాలకు వ్యాపించి ప్రస్తుతము మన ఆంధ్రప్రదేశమున 2,48 000 ఎకరములలో సాగుచేయబడుచున్నదని అంచనా వేయబడినది. భారతదేశపు వర్జీనియా పొగాకు ఉత్పత్తిలో నూటికి 95 పాళ్ళు ఆంధ్రప్రదేశములో పండింపబడుచున్నది సాలీనా రమారమి 12 కోట్ల పౌన్లు ఉత్పత్తిలో 9 కోట్ల పౌన్లు వరకు యితర దేశములకు ఎగుమతి చేయబడుచున్నది. ఇందు మూలమున 10 కోట్ల రూపాయలు విదేశ మారకము లభించుటేగాక పొగాకుపరిశ్రమ వేలాది రైతులకు, లక్షలాదికూలి జనమునకు వృత్తిజీవనోపాయముకల్పించి వాణిజ్య పంటలలోను, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలలోను అగ్రస్థానము వహించుచున్నది. ఇంత విలువైన పంట విషయంలో, రైతులు ఎక్కువ శ్రద్ధ వహించి నాణ్యతను వృద్ధిచేసి వారి లాభములను పెంపొందించవలసియున్నది.

పొగపైరుకు అనుకూలమైనచేలలు:

కొండల ప్రాంతములయందు నేల వాటముగా నుండుట వలన, భూములలో వర్షపాతమువల్ల కల్మష పదార్థములన్నియు కొట్టుకొనిపోయి, కొంచెము పల్లముగానున్న భూములలో సేంద్రియ పదార్థము చేకూర్చబడిన ప్రాంతములయందు పొగాకుపైరు చేసిన పెద్ద ఆకులు కలిగి ఆకర్షణమైన రంగు, సమమైన స్వాదిష్టమైన వాసన మిశ్రమమునకు గుణతగలిగి తక్కువ ఖర్చులలో పండించుటకు ఎక్కువఅనుకూలత గలదు. బాడవ నేలలయందు, బండనేలలయందు ఎక్కువగా నున్న ముండు భూములయందు మరి ఇసుక ప్రాంతములలో చవిటి స్థలములలో ఈ పైరు సాగుచేయకూడదు భూమిలో భాస్వరము, పొటాషియము హెచ్చుగానున్న స్థలములు పొగతోటలకు మిక్కిలి అనుకూలము. పంట మార్పు అనగా మూడు సంవత్సరముల కొకమారు పొగపైరు వేసినానాణ్యత దిగుబడివృద్ధి యగును.

తొలికృషి:- వేసవి ఎండలుపారం భించకమునుపే ట్రాక్టరుతో దున్నుటగాని, గడ్డపారతో గడ్డ విరిచినగాని, భూమిలో చీడపీడలు సశేషములన్ని ఎండవేడిమికి నశించి భూమిగుల్లబారి భూసారము పెంపొందును. తొలకరి నర్వములు ప్రారంభములో ఎకరము ఒకటికి 6 నుండి 8 బండ్లు జాగు గా వీటిన పశువుల ఎరువునుతోలి భూమిలో లోతుగా పడునట్లు చేయవలయును. పశువుల ఎరువుద్వారా గాని, పచ్చి ఆకుపైరుద్వారాగాని సేంద్రియ పదార్థమును భూమికి చేర్చుటవలన మేలురకము పొగాకు ఉత్పత్తి చేయుటకు ఎక్కువ అవకాశముగలదు. భూమిని కనీసం 4 సార్లకన్న ఎక్కువ దున్నుట మంచిదికాదని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. కలుపు మొక్కలు లేకుండా వర్షపునీరు భూమిలో ఇంకునట్లుగా పైపాటుచేయవలెను. తొలుటలు నాటుటకు 15 రోజులు ముందుగా రసాయనిక ఎరువు, భూబలమునుబట్టి అనగా భూమిలోమట్టి పరీక్ష కావించి- మొత్తము బలము యెకరమునకు 20 పౌళ్ళ నత్రజని అందచేయుటకు 100 పౌన్లు ఎమ్మోనియం సల్ఫేటు నాగలి చాలు వెనుక 4 అంగుళాలు గా ఎరువు వేసి చాళ్ళకు అడ్డముగా గుంటకతోలి ఎరువును మట్టికింద కప్పివేయవలెను.

విత్తనము:- ఆరంభమునుండి హరిజన్ స్పెషల్ అను ఉత్తమజాతి విత్తనమును రైతులు పైరుచేసి నాణ్యమైన మంచి సువాసన మృదువైన రుచికరమైన ఆకర్షణీయమైన రంగుగల పొగాకు పండించిరి. ఇటీవల తక్కువ గ్రేడు పొగాకు రకములు, కరేడు, పుచ్చు మరియు కార్బు ఎక్కువపంట నిచ్చునన్న ఉద్దేశముతో పైరు చేయుచుండిరి. మరియు ఊరకముల పొగాకు మెరయురంగు కొద్దిరోజులలో మారిపోయి సిగరెట్టు తయారు చేయుటకు అనుకూలపడదని తెలియచెప్పిరి. ఇవి హెచ్చుదిగుబడిగాని, మంచి గ్రేడు పొగాకుగాని ఇవ్వగలవను యభిప్రాయము రైతులకు కలుగుటకు వీటి ఆకుల పలుచదనమే ఇది చాలాదుర్గుణమనియు మరియు బంక, బూడిద తెగులు మున్నగు తెగుళ్ళకు చీడలకు హెచ్చుగా గురియగుచుండును ఇట్టి రకములను పైరుచేయుటవలనరైతులు తాము నష్టపడుటమేగాక, ప్రక్కవారి పొలములలోగూడ, యీ తెగుళ్ళు, చీడలు, ప్రవేశపెట్టుటకవకాశము గల్పించిన వారలగుదురు. అదియుగాక హరిజన్ స్పెషల్ వలెగాక, అమెరికాలో నాటు మున్నగు అవాంఛనీయమైన రకములలో తయారైన సంకర జాతి రకములైన కరేడు, పుచ్చు శుద్ధమైన జాతివికావు. దిగుబడి, నాణ్యతలో గూడ శ్రేష్ఠమైనవి కావని రాజమండ్రిలోని పొగాకు పరిశోధకులు వెల్లడించిరి.

ఇటీవల వర్జీనియా పొగాకుముఖ్యకొనుగోలుదార్లు ఇంగ్లండు, వ్యాపారస్తులు ఇండియా పొగాకు సువాసన, మృదుత్వముతగ్గి మట్టివాసన వస్తున్నదని ఇటువంటి పొగాకు నెక్కువగా ఉత్పత్తిచేసిననిగరెట్లు తయారుచేయుటకు పనికిరాదని తెలియజెప్పిరి కనుక రైతులందరు నాణ్యమైన పొగాకు పండించుటకు పేరుపొందినఉత్తమజాతి విత్తనము హరిజన్ స్పెషల్. జాతం అనురకములను పైరుచేసి కొనుగోలుదార్లకు అనుకూలమైన పొగాకునే పండించి లాభమును పెంపొందించి, దేశ సౌభాగ్యమును కాపాడవలయును-

వచ్చిఆకు విరుచుట, క్యూరింగు, గ్రేడింగు మరియు అమ్మకము:-పక్వమునకు వచ్చినఆకు ఉదయమునకోసి పచ్చి ఆకు నలిగిడి చిత్తడి లేకుండా బారనుకు 650 కర్రలకు మించకుండ ఎక్కించి శాస్త్రీయ పద్ధతిని విస్తరణశాఖవారి సలహా ప్రకారముక్యూరింగు చేసిన బొగ్గుఖర్చు తగ్గి ఆకులోమరకమాడు పనికిరాని పొగాకు దిగుబడి తగ్గి నాణ్యమైనపొగాకు ఎక్కువగా వచ్చును.

గుంటూరు జిల్లాలో సహకార సంఘంద్వారా కొంతమంది రైతులు వారి పొగాకుతెచ్చి, అగ్ మర్వు గ్రేడింగు చేయించి అమ్ముకొన్నందువల్ల వారి పొగాకునకు సక్రమధర పొంది, అందువలన ఎక్కువ లాభము వచ్చుటకు అనుకూలతగలదని కచ్చాబేళ్ళను కొనుగోలు చేయువారు క్రమధర యివ్వనందువల్ల చాల నష్టము వచ్చునన్నదని గ్రహించిరి. రైతులందరు సహకార సంఘములోచేరి పొగాకు క్రమవర్ధతిన గ్రేడింగుచేయించి విక్రయించి క్రమధర రాబట్టు కొనవలెను.

ఇటీవల కొన్ని పాశ్చాత్య దేశములు ప్రాచ్య దేశములు పొగాకు పంటలో స్వయంసమృద్ధి పొందుటకు ప్రయత్నించుచున్నవి. అదియుగాక దిగుమతి చేసుకొనే దేశములు అవి పొందుచున్న సహాయము డాలరు అందుబాట్లు ఏర్పాట్లుద్వారా అమెరికా పొగాకు కొనుగోలు చేయుటవల్ల విదేశ మార్కట్టులో ఇండియా పొగాకు అత్యధికపోటీకి నిలువలసి వచ్చినది.

విషయమును లగమించి యిప్పుడు రమారమి సగముకన్నా ఎక్కువ విస్తీర్ణములో పైరు చేయబడుచున్న కరేడు, పుచ్చు, అసుతక్కువ జాతి రకములు పూర్తిగా విసర్జించి, హరిజన్ స్పెషల్ లేక జాతం అను ఉత్తమజాతి వంగడములను పైరుచేయవలయును. రాజమండ్రి పరిశోధన స్థానమువారు విక్రయించు శుద్ధమైన విత్తనము, విస్తరణశాఖ సిబ్బంది ద్వారాగాని, మార్కెటు కమిటీల సిబ్బందిద్వారాగాని, పొందినాణ్యమైన పొగాకు అనగా ఆకర్షణీయమైన రంగు, సమమైన స్వాదిష్టమైన సువాసన చయరు పదార్థములు గలిగిన ఆకున ఉత్పత్తి చేయవలెను. అందువలన ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్పత్తిదార్లకు వర్తకులకు లాభదాయకమగుటయేగాక విదేశాలలో పండుచున్నట్టి అమెరికా రొడేషియా, కెనడా పొగాకులతో ఇండియా పొగాకుకూడ పోటీకి నిలుచుటకు వీలగును.

A. B. C. చార్మింగ్ స్టెయిన్‌లెస్ స్టీల్ & బ్రాస్ పాత్రలు.

మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు

వెంటనే వ్రాయండి.

ఏసియన్ బైసికిల్ కాంపొనెంట్స్

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు

161, యరవాడ- పూనా.

వ్యవసాయ పట్టభద్రుల జీతాలను హెచ్చించాలి

ప్రభుత్వానికి శ్రీమతి అచ్చమాంబ (ఎం.పి.) విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టో 17

వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం తగు వేతనాల్ని ఇవ్వడం అవసరమని డా॥ కె. అచ్చమాంబ (ఎం.పి) విజయవాడలో ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయశాఖలోని సాంకేతిక పట్టభద్రులు, అప్పర్ సబార్డినేట్స్ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించవలసిన సమయం వచ్చిందని ఆమె అన్నారు.

ఇంజనీరింగ్, వైద్యశాఖలలోవలెగాక వ్యవసాయశాఖలో సాంకేతిక సిబ్బంది కొరత ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయపట్టభద్రులుకూడ ప్రైవేటు సంస్థలనే ఆకర్షించబడుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయశాఖలో కొద్దిమంది గజిటెడ్ ఆఫీసర్లే ఉన్నారు. అది సక్రమంగా నిర్వహించబడటం లేదు. పరిస్థితి యిది అయినా వారికి యివ్వబడిన పని ఎక్కువగా ఉంది. అధికారోద్యోగిత్రిప్ట్రాయ్ వ్యవసాయం, పశువైద్యంలో పట్టభద్రుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ చూపుతున్నదృష్ట్యా పేకమిటీ వారికి న్యాయం జరిగేటట్లు చేయడం అవసరమని ఆమె కోరారు.

అప్పర్ సబార్డినేట్లకు జీతాల్ని హెచ్చించాలని సుమారు 25 గురు శాసనసభ్యులు పేకమిటీకి మెమోరాండం సమర్పించారు.

ప్రముఖ శాసనసభ్యులు శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణ, రేమల్ల తిరుపతిరావుగారలు నిన్న పేకమిటీ అధ్యక్షులైన ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డినీ, నేడు కళ్ళుడైన ప్లానింగ్ మంత్రి శ్రీ వి.వి. రాజును, యింకా కావిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు, వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగార్లను యీ సందర్భంలో కలుసుకొన్నారు.

కాంతి పుల్ల

A. B. C. చార్మింగ్ స్టెయిన్‌లెస్ స్టీల్ & బ్రాస్ పాత్రలు.

మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు

వెంటనే వ్రాయండి.

ఏసియన్ బైసికిల్ కాంపొనెంట్స్

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు

161, యరవాడ- పూనా.

నేటి రాత్రి నేటి రాత్రి

ఫిలిమ్‌స్థాన్ వారి

* సంస్కార్ *

ప్రేక్షకులు అత్యధికముగా పొగడుచున్నారు.
మహోజ్వల సాంఘికచిత్రమును తెరపై చూచి ఆనందించండి.

శా॥ అమిత, అనంత్ కుమార్, రంజన్, కీ॥ శే॥ యాకుబ్, లీలామిశ్ర, బద్రిప్రసాద్, రణ్‌ధీర్, రాజ్‌కిషోర్.

దిల్‌షాద్ మినర్వా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రెండు థియేటరులయందు 22 తేదీ వరకు ప్రతిరోజు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥
రేడియో సిలోన్ నుండి ఆదివారం ఉ॥ 11-30 గం॥ మరియు గురువారం సా॥ 7-30 గం॥ కథ, పాటలు వినండి.
(Cima) ఫిలిమ్‌స్థాన్ విడుదల

కుమన్ పర్వతముల ప్రకృతిశోభ చూచి ఆనందించండి.

"మధుమతి"

10 వ వారము
జమ్‌ఉద్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
ప్రారంభము నుండి తప్పక చూడండి.
(Cima) రషీద్ మెహతా అండ్ కంపెనీ విడుదల.

18 వ అద్భుత సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్స్,

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎస్. టి. రామారావు, లేలంగి, గిరిజ, రాజసులోచన.

రీగల్- హైదరాబాదు. & రాజేశ్వర్- సికిందరాబాదు.
నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
అక్టోబర్ 20, 21, 22 తేదీలలో సా॥ 2-30 గం॥ మ్యాటినీ.
56 వ రోజు: మార్కండేయ- వరంగల్.
3 వ వారము: రామాటాకీస్- కొత్తగూడెం. హనుమాన్-రాయ్‌చూర్.
(CIMA) రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

19-10-1958 ఆదివారమునుంచి 25-10-1958 శనివారము వరకు

గ్రహగతి:- మీనములో కేతువు, వృషభములో కుజుడు - కన్యలో రాహువు, 22 వరకు శుక్రుడు - తులలో రవి, బుధ, గురులు 22 నుంచి శుక్రుడు - వృశ్చికములో శని - ధనుర్మకర, కుంభ, మీనములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము, ఆరోగ్య మొకవంక - అనారోగ్య మొకవంక ఉంటూ ఉంటవి వ్యసనము దుఃఖము, ఇనుమడించిన క్లేశము, విడువని వ్యయము సంభవించగలవు. 20, 21 తేదీలు మంచివి అశ్విని-స్వాధికారాభివృద్ధి 19 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము. 20 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 24 బంధుదర్శనము శుభవార్తలను వినుట ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగం. భరణి-స్వప్రజ్ఞాకార్యాలోచనము 20 బంధుదర్శనం ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము, 24 బంధుదర్శనము నాట్యదర్శనము 25 ఇష్టమిత్రగోష్ఠి కేళివిలాసము, కృత్తిక-ఆకస్మిక ధనవ్యయము. 20 బంధుదర్శనము ధనలాభము. 21 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము 25 బంధుదర్శనము అన్యస్థల నివాసము ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛా విహారము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతోప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు. ఆభరణప్రాప్తి యుంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని దండుగలు, ఖేదము, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి 22 వరకు ద్విగుణీకృత సుఖము 22 నుంచి క్లేశము. 22, 23 తేదీలు మంచివి. రోహిణి-కించిద్ధనలాభము. 21 బంధుదర్శనముఅప్రియవార్తా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి యత్నకృత కార్యసాధనము. 25 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము. మృగశిర-యత్నీకృత కార్యాలస్యము, 21బంధుదర్శనము మనోవైకల్యము. 22 ఇష్టమిత్రగోష్ఠి అనవసర ప్రసంగములు.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్రా
పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని దరిద్రదశ, సంతాపము. కలహము, చిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 22 వరకు శుభము. 22 నుంచి ఇనుమడించిన సుఖము 24,25 తేదీలుమంచివి. ఆర్ద్రా-రాజకీయ వ్యవహారాటంకము 22 బంధుదర్శనము చంచలమనస్సు ఇష్టమిత్రగోష్ఠి నీచకార్య ప్రీతి పునర్వసు-మిత్రజనవశకార్యానుకూలత. 22 బంధుదర్శనము చపలత్వము. 23 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవివాద.

కర్కటకము:

పునర్వసు 4 వ పాదము,
పుష్యమి, ఆశ్లేష.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలము. కార్యజయము ఒనగూడుతుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కానిపీడ, విడువని వ్యయము.కలహము, లోకులదృష్టిలో తేలికతనముసంభవించగలవు. 22 వరకు ఇనుమడించిన సౌఖ్యము. 22 నుంచి ఇనుమడించిన శుభము 19, 20, 21 తేదీలు మంచివి పుష్యమి-ఆకస్మిక రాజసన్మానము. 19 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి 23 బంధుదర్శనము సత్కథాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపం ఆశ్లేష-మహామహుల మైత్రి. 19 బంధుదర్శనం ధనవ్యవహారములోఆలోచన ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నం. 23 బంధుదర్శనమునం దూరవార్తాశ్రవణము 24 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము. నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది సంపత్ ప్రదమైన కాలము, కాని ధననష్టము, విడువని వ్యయమూ ఉంటవి. ఆరోగ్యము జాగుండదు. కలహము, హాని, ఆపద సంప్రాప్తమవుతవి. 22 వరకు అదృష్టము 22నుండి సౌఖ్యము 21,22 23 తేదీలు మంచివి మఖ-నూతన కార్యనిర్మాణము. 19 బంధుదర్శనము ధన నిక్కచ్చి 20 ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేక జ్వరపీడ. 24బంధుదర్శనము నాట్యదర్శనము ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్ర ధారణ. పుబ్బ-ప్రయత్నముతో కార్యసాధనము-20 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి కామచింత. 24 బంధుదర్శనము వర్తక జనస్నేహము. 25 ఇష్టమిత్ర గోష్ఠి చిత్రవస్త్రధారణ ఉత్తర- అకారణశత్రుత్వము. 20 బంధుదర్శనము ధనలాభము. 21 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 25 బంధుదర్శనము పుణ్యపురుష సందర్శనమూ ఇష్టమిత్రగోష్ఠి కేళిలోలత్వము

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1,2 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని విడువని వ్యయము త్రిగుణీ కృతభీతి మోపు అవుతవి. 22 వరకు ఆరోగ్యము 22 నుంచి అదృష్టము 22 23 24 25 తేదీలు మంచివి. హస్త-విచిత్ర వస్తులాభము. 21 బంధుదర్శనము అధిక వ్యయము. ఇష్టమిత్రగోష్ఠి మృదుమధుర పదార్థ భక్షణము 25 ఇష్టమిత్రగోష్ఠి సద్వస్త్ర ధారణ. చిత్త-రాజకీయ వ్యవహార భీతి, 21 బంధుదర్శనము కలసివచ్చిన పనిచెడుట, 22 ఇష్టమిత్రగోష్ఠి తొందరమాటలు.

తుల:

చిత్త 3,4 పాదములు,
స్వాతి, విశాఖ 1,2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. స్థాన చలనము, త్రిప్పట, నిర్బంధ పరిస్థితి, భీతి, ద్విగుణీకృత హాని సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా నడితోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. 22 వరకు ఐశ్వర్యము 22 నుంచి ఆరోగ్యము. 24 25 తేదీలు మంచివి. స్వాతి-దుష్టవార్తా శ్రవణము 22 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి విశాఖ-నూతనవ్యాపార ప్రయత్నము. 22 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. 23 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము,
అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది లాభ ప్రదమైన కాలము- కాని కలహము, ఆపద, క్లేశము, దుఃఖము, అనారోగ్యము, ఎడతెగని వ్యయము సంభవించ గలవు- 22 వరకు సంతోషము 22 నుంచి ఐశ్వర్యము, 20,21 తేదీలు మంచివి అనూరాధ- నష్టధనప్రాప్తి, 19 ఇష్టమిత్ర గోష్ఠి ధనవ్యయము. 23 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి శుభవార్తా ప్రసంగము. జ్యేష్ఠ-మిత్ర జనసహాయము. 19 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము- ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట. 23 బంధుదర్శనము సంఘములో గౌరవము- 24 ఇష్టమిత్ర గోష్ఠి శ్వేత వస్తులాభము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది- సంతోష ప్రదమైన కాలము, ఆరోగ్యము మేలుగా ఉంటుంది. లాభము ఇనుమడించి యుంటుంది. కాని హాని, విరోధము, శోకము సంప్రాప్తమవుతవి. 22 వరకు అవమానము 22 నుంచి ఇనుమడించిన సంతోషము. 22,23 తేదీలు మంచివి మూల- సంగీత సాహిత్య సరస సల్లాపముల యందు ఆసక్తి, 19 బంధుదర్శనము సుఖభోజనము. 20 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 24 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు పూర్వాషాఢ- రాజకీయ గోష్ఠి 20 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ-ఇష్టమిత్రగోష్ఠి నిర్లేఖకశత్రుత్వము. 24 బంధుదర్శనము ధనలాభము. 25 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము- ఉత్తరాషాఢ-వంచకులైన మిత్రులవల్ల మోసము, 20 బంధుదర్శనము మధుర పదార్థ భక్షణము 21 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్ర ధారణ. 25 బంధుదర్శనము మతిమరపు ఇష్టమిత్ర గోష్ఠి మానసోల్లాసము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు.
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు,

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభ ప్రదమైనకాలము- కార్యజయం ఒనగూడుతుంది- శత్రువులు నశించిపోతారు. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది కాని సంతాపము ధననాశము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 22వరకు స్త్రీలాభము 22 నుంచి అవమానము, 25 తేదీ మంచిది- శ్రవణం- స్వస్త్రీ సౌఖ్యహాని- 21 బంధుదర్శనము అమితాహార భక్షణము- ఇష్టమిత్రగోష్ఠి శుభవార్తా ప్రసంగము- 25 ఇష్టమిత్ర గోష్ఠి సంగీత సరస సల్లాపములు- ధనిష్ఠ-వ్యవసాయముల యందు ఆసక్తి- 21 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము 22 ఇష్టమిత్రగోష్ఠి కలసి వచ్చినవని చెడుట.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం,
పూర్వాభాద్ర 1, 2,3 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయంతో అంతమవుతుంది. సంతానయోగక్షేమం లుగా మేలుగా ఉంటవి కాని కార్యవిఘ్నము, దరిద్రదశ వైరము, శత్రుభీతి పొరబాట్లు సంభవించగలవు. 22 వరకు భీతి 22 నుంచి స్త్రీలాభము. శతభిషం-ధనవిషయమై ప్రయత్నము, 23 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము పూర్వాభాద్ర-రాజకీయ వ్యవహారాటంకము 22 బంధుదర్శనము సాధుజన సందర్శనం 23 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది, సంతోషప్రదమైన కాలము. లాభముఎడతెగకుండా ఉంటుంది కాని కుటుంబ అరిష్టము హాని,అనారోగ్యము,ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి 22 వరకు క్లేశము 22 నుంచి ముప్పిరిగొన్నభయము, 19 తేదీ మంచిది-ఉత్తరాభాద్ర- రాజకీయ వ్యవహారజయం 19 ఇష్టమిత్రగోష్ఠి శౌర్యము-23 బంధుదర్శనము దేవతాభక్తి ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము- రేవతి-యత్నీకృత కార్యసాధనము- 19 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి కార్యవైకల్యము, 23 బంధుదర్శనము దూరవార్తా శ్రవణము, 24 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము-

---

చిక్కడపల్లి నాలాలో పడి శిశువు మృతి

(మా.వి)

హైద్రాబాద్, అక్టో 18

హుస్సేన్ సాగర్‌నుండి విడివడి ప్రవహించే చిక్కడపల్లి నాలా పై హిమాయత్ నగర్ వద్ద ఉన్న నేల వంతెనమీద పడుతున్న ఒక వ్యక్తి గత కొన్నాళ్ళుగా దాని పై నీళ్ళు పారుతూ ప్రాచిపట్టి ఉన్నందున జారిపడగా అతని చేతులోఉన్న నాల్గు సంవత్సరాల బిడ్డ ప్రవాహంలో పడినన్న సాయింత్రం కొట్టుకుపోయింది. ఆ పిల్ల కళేబరం కానరాలేదు.

హిమాయత్ నగర్ ప్రాంతాన్ని వివేకనగర్, లేబర్ కాలనీ (చిక్కడపల్లి ప్రాంతం)లను కలుపుతూ దగ్గరదారిగా యీ నాలాపైగల నేలవంతెనను అనుదినం పలువురు ఉపయోగిస్తుంటారు. శాస్త్రపానపడితేచాలు యీ మార్గం ప్రవాహజలంతో మునిగిపోతుంది.

ఈ నేల వంతెనను ఎత్తుగా పెంచి పరైన వంతెన కట్టడానికి కార్పొరేషన్ పూనుకుంటే హైదరాబాదు మాదాలు అరికట్ట బడడమే కాక మంచి రవాణా సౌకర్యంగా క్రొత్త మార్గం ఏర్పడే అవకాశంకూడా ఉంది.

భారత దేశానికి తోడ్పడుటం ప్రపంచబ్యాంకుకు గర్వకారణం

బ్లాక్, యాకబ్సన్ వీడ్కోలు ప్రసంగాలు

న్యూఢిల్లీ, అక్టో 18

భారతప్రజలు సాగిస్తున్న కృషిలో తోడ్పడగలుగుతున్నందుకు అంతర్జాతీయ బ్యాంకు గర్విస్తున్నదనీ యీకృషి ఫలితాలు ఇండియాలోనేగాక ప్రపంచము అంతటా కన్పించగలవనీ అంతర్జాతీయ బ్యాంకుఅధ్యక్షుడు యాకోబ్ బ్లాకు ఆకాశవాణి వివిధ కేంద్రాల ద్వారా ప్రసారము చేయబడిన ఒక వీడ్కోలు ప్రసంగంలో సత్కాక్షిణించారు.

అంతర్జాతీయదత్తవ్యనిధి మేనేజింగ్ డైరెక్టరు పైర్ యాకబ్సన్ కూడా ప్రసంగిస్తూ న్యూఢిల్లీ సమావేశంలో జరిగిన నిర్ణయాలు చరిత్రాత్మకమైనవనీ ప్రపంచఆర్థికచరిత్రలో న్యూఢిల్లీ పేరు చిరస్థాయిగా ఉండగలదనీ అన్నారు. భారతదేశపు ద్వితీయప్రణాళిక ప్రజాస్వామ్యం యొక్క జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచడానికి సాగుతున్న మహత్తరకృషి అని బ్లాకు తన ప్రసంగంలో అన్నారు.

ఈప్రణాళిక సఫలం అవుతుందా కాదా అనేది విదేశాల సహాయంపైన గాక విశేషంగా ప్రజల స్వయంకృషిపైనే ఆధారపడి ఉంటుందనీ భారతదేశం ప్రజాస్వామిక విధానం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచగలదా? అని ప్రపంచం ఆతురతతో నిరీక్షిస్తోందనీ, ఈ కృషి సఫలమయితే భారతదేశం అవలంబిస్తున్న జీవన విధానం ఇతరబడుగు దేశాలకు కూడా ఆదర్శప్రాయం కాగలదనీ బ్లాకు అన్నారు.

ప్రపంచ బ్యాంకు యింతవరకు ఏ దేశానికీ యివ్వనంత మొత్తాన్ని అంటే 50 కోట్ల డాలర్లప్రైచిలుకు మొత్తాన్ని ఇండియాలోని ప్రాజెక్టులకోసం అప్పు యిచ్చింది ప్రథమ ప్రణాళికప్రారంభము కావడానికి పూర్వంనుంచిఆనగా సుమారు 10 ఏళ్ళనుంచి ఈఅప్పులివ్వడం జరుగుతోంది దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్మించబడుతున్న 20కి పైగా పెద్ద ప్రాజెక్టులకు కావలసిన వస్తుసామగ్రిని పరికరాలను దిగుమతి చేయడంలో బ్యాంకు తోడ్పడుతూ వచ్చింది. పాశ్చాత్య, మధ్యభారతదేశంలో బ్యాంకుసహాయంతో కొన్ని ట్రాక్టర్లతోను, బ్యాంకుసహాయంతో నిర్మించిన ఇరిగేషన్ వనరులతోను ఎంతో వ్యవసాయభూమి సాగులోకి తేబడినది. మద్రాసు రేవులో బ్యాంకుసహాయంతో కొన్న క్రేన్‌లు, బుల్ డోజర్లు మొదలయిన సామగ్రి ఎంతోఉంది

పైర్ యాకబ్సన్ తన ప్రసంగంలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంకుల సాధనసంపదను పెంచాలనే ప్రతిపాదన వచ్చింది గనుక ఈ సమావేశానికి ఎంతయినా ప్రాముఖ్యంఉందన్నారు. సాంకేతిక ఆర్థిక సహాయము ద్వారా ఆయాదేశాల కరెన్సీలు నిలకడగా ఉండేటట్లు చేయడం అంతర్జాతీయ ద్రవ్యనిధి ముఖ్య కర్తవ్యమనీ యిటీవలి సంవత్సరాలలో నిధి చాలా కృషిచేసిందనీ, రిజర్వు బ్యాంకు ఆస్తులను పెంచేనిమిత్తం నిరుడు ఇండియాకు 20 కోట్ల డాలర్లబుణం యిచ్చాం యాగవులోను యితరత్రాను ద్రవ్యమారకానికి సంబంధించినఅనేకవిషమ పరిస్థితులు ఏర్పడినా వాటిని నిధిఆర్థిక సహాయంతో జయప్రదంగా అధిగమించడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు, తద్వారా ప్రపంచవాణిజ్యం అభివృద్ధియై 63 సభ్య దేశాలలోని కోటానుకోట్ల ప్రజలజీవనప్రమాణాలు అభివృద్ధి చెందగలదని యాకబ్సన్ అన్నారు-

ం ఇండియాలో నిధిబ్యాంకు సమావేశము జరగడం వలన వెనుకబడిన దేశముల సమస్యలను మరింత స్పష్టముగా అవగాహన చేసుకోవడానికి అవకాశం యేర్పడింది. సమావేశంలో పాల్గొన్న పారిశ్రామిక దేశాల ప్రతినిధులందరూ బడుగుదేశాలకు తోడ్పడాలనే వాంఛను వ్యక్తంచేశారు. ప్రతినిధులు ఇండియా ఎంత దారిద్ర్యం అనుభవిస్తున్నదీ గమనించారు ఇందువలన ఇండియాను అభివృద్ధిపరచడం ఆవశ్యకమని వారు గుర్తించడానికి అవకాశం ఏర్పడింది.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు క్రింద సంతకము చేసినవారికి 1958 నవంబరు 15 వ తేదీ మధ్యాహ్నం 12-0 గం॥ వరకు అందునట్లు సీల్డుటెండర్లు పంపవలెను, ఆదేరోజు సా॥ 5-0 గం॥కు టెండర్లు తెరువబడును.

వరుస్య సంఖ్య	వివరములు	అంచనా మొత్తం	కోరబడిన డిపాజిట్ పైకము (అంచనా మొత్తములో 1 %)	పూర్తి చేయవలసిన గడువు.
(1)	బంగ్లాల ఆవరణ నెం 8 లో లేయింగ్ ఔట్ కాలనీరోడ్ పొడవు అంచనా 1 మైలుతో సహా (వాటర్ బౌండ్ మెకాడంరోడ్)	36,000	360	గుర్తించిన తేదీ నుండి 4 మాసములు.
(2)	రుద్రంపూర్ కాలనీ నెం 2 లో లేయింగ్ ఔట్ కాలనీ రోడ్లు (ఆనందఖని ఆవరణ) పొడవు అంచనా 2½ మైళ్ళు (వాటర్ బౌండ్ మెకాడంరోడ్)	90,000	900	గుర్తించిన తేదీ నుండి 8 మాసములు.
(3)	"బి" పవర్‌హౌస్ కు భద్రాచలంరోడ్ స్టేషన్ వద్ద రైల్వే సైడింగ్ ఏర్పాటు కొఱకు నేలపని.	22,000	220	గుర్తించిన తేదీ నుండి 8 మాసములు
4)	కొత్తగూడెం కాలరీస్ నెం. 2 ఇన్‌క్లైయిన్ సమీపమున రైల్వే సైడింగ్ ఏర్పాటు కొఱకు నేలపని.	35,000	350	గుర్తించిన తేదీ నుండి 4 మాసములు

కోరబడిన డిపాజిట్ ధనము నగదు లేక గవర్నమెంటు సెక్యూరిటీలలో పేమాస్టర్, సింగరేణికాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం వారికి చెల్లించి రసీదుపొంది అట్టిరసీదు టెండరుతెంట జతపరచవలెను. రసీదులేని టెండర్లు అంగీకరించబడవు.

గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు బాండుపై సంతకము చేయు సమయమున పనియొక్క అంచనా మొత్తముపై 1% అదనపు డిపాజిట్ చెల్లించవలెను:

టెండరుఫారములు, ప్లానులు, పరిమాణముల స్పెసిఫికేషనులు సెక్యూరిటీ కార్యాలయము, హైద్రాబాదు లేక పేమాస్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెము వారినుండి ప్రతి పనికి సెట్టుకు రు. 5/- చెల్లించిన పొందవచ్చును.

ఏ కారణములు చూపక ఏ టెండరు లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు జనరల్ మేనేజరు హక్కుగలిగి యున్నారు.

ఎస్. కె. నార్గండ్‌కర్;
జనరల్ మేనేజర్:
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం, కాలరీస్, (P. O.)
ఆంధ్ర ప్రదేశ్.

రైల్వేసర్వీస్ కమీషన్, మద్రాసు

ఎంప్లాయిమెంట్ నోటీసు: నెం: 16/68/1111

సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ డివిజనులో స్కేలు రు: 60-150 (శిక్షణకాలములో రు. 60/- మామూలు అలవెన్సులు కలిపి) లో ట్రాఫిక్ సిగ్నలర్స్ 35 పదవులకుగాను దరఖాస్తులు కోరబడుచున్నవి. నిమ్న తరగతులకు 5 పదవులు, కొండజాతులు, ఆంగ్లోఇండియన్‌లకు ప్రతి దానికి 2 పదవులు రిజర్వుచేయబడినవి.

వయస్సు:- 1-11-1958 కి 18 మరియు 21 సంవత్సరములలోపు ఉండవలెను.

యోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేక సమానమైనపరీక్ష మరియు రెలిగ్రాఫు సంపుట తీసుకొనుటలో నిమిషమునకు 16 మాటల స్పీడు కలిగి యుండవలెను. మంచి శరీరదార్ఢ్యము మరియు ఆటలు & క్రీడారంగములలో అనుభవము పొందియున్న యెడల ఆధిక్యముగా పరిగణింపబడును.

దృష్టి:- అద్దములు లేక మామూలు దృష్టి కలిగి యుండవలెను.

సెక్యూరిటీ:- ఎన్నికయిన అభ్యర్థులు అగ్రిమెంటు వ్రాసియిచ్చి నగదు సెక్యూరిటీగా రు. 50/- లు చెల్లించవలెను.

గమనిక:- మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో ఇంగ్లీషు లెక్కలు, ప్రతిదానిలో 40 శాతము (నిమ్నతరగతులు, కొండజాతుల వారికి 35 శాతము) ప్రాంతీయభాషలో 35 శాతము ఇతర సబ్జెక్టులలో 30 శాతము మార్కులకంటె తక్కువ పొందిన అభ్యర్థులు దరఖాస్తులు పంపనవసరములేదు. లేక అట్టి అభ్యర్థులు, ప్రీయూనివర్సిటి, ఇంటర్ మీడియేట్, లేక హెచ్చుపరీక్షలు ప్యాసయి యున్న యెడల దరఖాస్తు చేయవచ్చును.

2. నిమ్నతరగతి, కొండజాతుల అభ్యర్థుల విషయములో 5 సంవత్సరముల వయసు పరిమితి సడలింపబడును. రిజర్విస్టులు, బోనఫయిడ్ కాందిశీకులు మరియు వార్ సర్వీసు అభ్యర్థులు (వార్ సర్వీసు చేసినంతవరకు) 30 సంవత్సరముల వరకు వయసుపరిమితి సడలింపబడును.

3. దరఖాస్తులు నిర్ణీతఫారము రు. 1/- చెల్లించిన (నిమ్నతరగతి కొండజాతులు, కాందిశీకులకు 25 న॥ పైసలు) ముఖ్య రైల్వే స్టేషనులనుండి పొంది (కమీషన్ ఆఫీసులో కి రకపు) పూర్తిచేసి సెక్రెటరీ రైల్వే సర్వీసు కమీషన్, త్యాగరాయనగర్ మద్రాసు-17 కు 11-11-1958 తేదీలోపు అందజేయవలెను. దరఖాస్తు వెంట స్వంతఅడ్రసు కలిగి (15 న॥ పైసల) స్టాంపులుగల కవర్లను పంపి ట్టి అభ్యర్థులకు మాత్రమే తమ దరఖాస్తుల ఫలితము తెలియజేయబడు .

4. ఏవిధమైన ప్రచారము జరిపేయెడల అభ్యర్థి అనర్హుడుగా పరిగణింపబడును.

ఉషా కుట్టుమిషనులు

నగదు లేక వాయిదా పద్ధతులపై పొందవచ్చును.

నవీన ఆకర్షణీయ సులభమైన, వాయిదా పద్ధతులలో ప్రవేశపెట్టబడినవి.

తయారు చేయువారు: ది తై ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్- కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్స్:-

నథూలాల్ జీ

గన్ ఫౌండ్రి హైదరాబాద్, (A. A.) ఫోన్: 5118 | రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్. ఫోన్: 3415 | [illegible] సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతివారు అద్భుతముగా పొగడుచున్నారు.
ఇంతవరకు చూడనట్టి మహత్తర కథావస్తువని ప్రేక్షకుల అభిప్రాయముల వెలిబుచ్చుచున్నారు.

ఆర్. ఆర్. పిక్చర్స్

* కార్తవరాయని కథ *

[తెలుగు]

తారాగణం:- ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, ముక్కామల, కన్నాంబ, రాజనాల, ఇ. వి. సరోజ, బాలకృష్ణ, సురభిబాలసరస్వతి, గిరిజ.

స్టుడియో: వాహిని. దర్శకత్వం: రామన్న.

ఒకే పర్యాయము:-

ప్రభాత్ అలంకార్
హైదరాబాద్. సికింద్రాబాద్
మరియు లక్ష్మి వరంగల్.

ప్రతిరోజు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥
కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.

(Trupix)

17 వ మహత్తర వారం

బాంబె ఫిలిమ్స్ వారి

* యహూది *

తా॥ సోహరాబ్ మోడి, నిగార్, దిలీప్ కుమార్, మీనాకుమారి.
దర్శకత్వం: బిమల్ రాయ్.

రాయల్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

12 వ అద్భుత సంయుక్త వారము.
పుష్పపిక్చర్స్ వారి,

* ఘర్ సంసార్ *

తా: పద్మశ్రీనర్గిస్, బాల్ రాజ్ సహానీ, పమ్మి, జానీవాకర్.

అశోక్ & మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటలు:- 3-15, 6-15 మరియు 9-30 గం॥
విజయ రిలీజ్.

(Trupix)

పశ్చిమజర్మనీ-ఇండియాల మధ్య రేడియో టెలిగ్రాఫ్, రేడియో ఫొటో సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టో 17

ఇండియా పశ్చిమ జర్మనీలమధ్య యీహాళ నేరుగా రేడియో టెలిగ్రాఫ్, రేడియోఫొటో ప్రసార సౌకర్యాలు ఏర్పడ్డాయి.

రేడియో టెలిగ్రాఫ్ సర్వీసు బొంబాయి, హాంబర్గులమధ్య రేడియో ఫొటో సర్వీసు కలకత్తా హాంబర్గుల మధ్య ఏర్పాటైంది.

ఈ సౌకర్యాల ప్రారంభోత్సవసందర్భాన, పశ్చిమ జర్మనీ ఇండియాల ప్రధాన మంత్రులమధ్య, కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి, పశ్చిమ జర్మనీ నౌకా టెలికమ్యూనికేషన్ల మంత్రులమధ్య అభివాద ప్రత్యభివాదాలు జరిగాయి.

ఇండియా ఇదివరకే 22 దేశాలతో రేడియో టెలిగ్రాఫ్ సర్వీసులు, 8 దేశాలతో రేడియో ఫొటో సర్వీసులు ఏర్పాటు చేసుకుంది.

పశ్చిమ జర్మనీ ప్రధాన మంత్రి, ఇండియా ప్రధానమంత్రికి యీ క్రింది విధంగా అభినందన సందేశం పంపించారు.

మన ఉభయదేశాలమధ్య రేడియో టెలికమ్యూనికేషన్ సౌకర్యాల ప్రారంభోత్సవ సందర్భాన మీకు భారత ప్రజలకూ శుభాకాంక్షలు పంపగోరుతున్నాను. ఈ సౌకర్యంవల్ల మనప్రజల మధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి కాగలవని విశ్వసిస్తున్నాను.

ఇండియా ప్రధాన మంత్రి పశ్చిమ జర్మనీ ప్రధాన మంత్రికి యీ అభినందన సందేశం పంపించారు.

ఉభయదేశాలమధ్య వైర్లెస్ టెలిగ్రాఫ్, రేడియోఫొటో సౌకర్యాలు ఏర్పడిన యీ సందర్భంలో మీకుశుభాకాంక్షలు పంపగోరుతున్నాను. భారత ప్రజలు పశ్చిమజర్మనీ ప్రజలకు తమ హార్దికమైన అభినందనలు శుభాకాంక్షలు అందజేస్తున్నారు. ఈ సౌకర్యంవల్ల మన ఉభయదేశాలు మరింత సన్నిహితం కాగలవని మీతో పాటు నేనుకూడా విశ్వసిస్తున్నాను.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పశ్చిమ జర్మనీ తపాలా టెలికమ్యూనికేషన్ల మంత్రి రిఛర్డ్‌స్టూయెర్లెన్‌కు క్రింది విధంగా అభినందన సందేశం పంపారు

ఇండియా పశ్చిమ జర్మనీల మధ్య రేడియో టెలిగ్రాఫ్, రేడియోఫొటో సర్వీసులు ఏర్పడిన యీ సందర్భాన మీకు నా హృదయపూర్వకమైన అభినందనలు అందచేయగోరుతున్నాను. ఈ సౌకర్యాలవల్ల ఉభయదేశాలమధ్య వాణిజ్యవ్యాపార సాంస్కృతిక సంబంధాలు అభివృద్ధి చెందగలవు.

పశ్చిమజర్మనీ తపాలా టెలికమ్యూనికేషన్లమంత్రి సందేశంలో ఇలాఉంది.

మన ఉభయదేశాలమధ్య రేడియో టెలిగ్రాఫ్ రేడియోఫొటో సౌకర్యాలు ఏర్పడడంవల్ల శాంతియుత సహకారం, స్నేహ సంబంధాలు అభివృద్ధికాగలవని విశ్వసిస్తున్నాను. మీకు నా దేశం తరపునా, నా తరపునా, ప్రభుత్వం తరపునా, అభినందనలు అందచేయగోరుతున్నాను.

తూర్పు పాకిస్తాన్ తంతివార్తలు

న్యూఢిల్లీ, అక్టో 17

తూర్పు పాకిస్తాన్‌కు యిప్పుడు సంకేతభాషలో తంతి వార్తలను తిరిగి స్వీకరిస్తున్నారని ఢాకానుంచి సమాచారం అందిందని సముద్రాంతర కమ్యూనికేషన్లశాఖ డైరెక్టర్ జనరల్ నేడు ప్రకటించారు.

ప్లైవుడ్ తేయాకు పెట్టెలపై ప్రమాణీకరణ సంస్థ చిహ్నం

మరొక సంస్థకు లైసెన్సు మంజూరు

న్యూఢిల్లీ, అక్టో 17

ప్లయివుడ్‌తో తయారైన తేయాకు పెట్టెలపై భారత ప్రమాణీకరణ సంస్థ ప్రామాణిక చిహ్నం వుపయోగించడానికి నీలిగుర్రీలోని ది ఇస్‌కో ప్లయివుడ్ అండ్ సామిల్ ఇండస్ట్రీస్ సంస్థకు భారత ప్రమాణీకరణ సంస్థ లైసెన్సు మంజూరు చేసింది.

ఈ ప్రమాణీకరణ చిహ్నంలో భారత ప్రమాణీకరణ సంస్థ చిహ్నం దానిపైన ప్లయివుడ్ అని వ్రాయబడి, క్రింద ప్రమాణం యొక్క సంఖ్య వుదాహరించబడి వుంటుంది.

ఈ ప్లయివుడ్ పెట్టెలు భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాల ప్రకారం తయారు చేయబడినాయని యీ చిహ్నం ధ్రువపరుస్తుంది. ప్రమాణీకరణ సంస్థ ధ్రువపరిచిన ప్లయివుడ్ల పెట్టెలలో బంగి చేయని తేయాకు ఎగుమతికి అనుమతించుమని ప్రభుత్వంచేసిన నిర్ణయంద్వారా ప్లయివుడ్ తేయాకు పెట్టెల ఉత్పత్తిదార్లు ఎక్కువమంది యీ లైసెన్సులను కోరుతున్నారు. ఇప్పటివరకూ 86 లైసెన్సులు మంజూరు అయినాయి. మరికొన్ని దరఖాస్తులపై చర్యతీసుకుంటున్నారు. కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ అభివృద్ధి వ్యవహారాల విభాగం అజ్మాయిషీ క్రింద ప్లయివుడ్ పెట్టెలపై యీ ప్రామాణిక చిహ్నం వేయబడింది.

ఈ పెట్టెల నాణ్యం విషయంలో ఏవైన అక్షేపణలుంటే అభివృద్ధి వ్యవహారాల విభాగానికీ, భారత ప్రమాణీకరణ సంస్థకు వెంటనే తెలియజేయాలి.

రామ్‌డ్రెసెస్ ★ ★ ★ ★ రామ్‌డ్రెసెస్

రామ్ డ్రెసెస్

ప్రఖ్యాతి చెందిన
రాందయాల్ సేడ్‌మల్ కం. వారిచే
ప్రవేశపెట్టబడినది.

అందము, ఆకర్షణ, మన్నిక, తగిన సైజులకు
తయారుచేయువారు:

ఎస్. బి. రామ్ & సన్స్

టుబాకోబజార్, సికింద్రాబాద్.

ఫోన్స్:-
ఆఫీసు:- 6951- ఫ్యాక్టరీ:- 8102.

సేల్స్ & షోరూమ్

సుల్తాన్‌బజార్ (శాఖ) హైదరాబాద్:-

* లభించు కేంద్రములు *

సిద్ధంబర్‌బజార్, హైదరాబాద్.	బద్రిప్రసాద్ జ్యోతిప్రసాద్
జగిత్యాల్	బాశెట్టి నరసింగం
నల్గొండ	టి. మల్లయ్య, పిచ్చయ్య
కరీంనగర్	కృష్ణా రెడీమేడ్ క్లాత్‌స్టోర్స్
వనపర్తి	అక్కల గోపన్న గౌడు
మిర్యాలగూడ	పాండురంగ క్లాత్‌స్టోర్స్
జనగామ	సుధాకర్ స్టోర్స్

* * * * * *

(A. A) ★ రామ్‌డ్రెసెస్ ★ ★ రామ్‌డ్రెసెస్ ★

దసరా మరియు దీపావళికి

బెంగుళూరు, బనారస్, గద్వాల, కంచి, ఇచల్‌కరంజి, షాపూర్ చీరెలు బ్లౌజు పీసులు, చేనేత మరియు మిల్లు వస్త్రములకు
దయచేయండి

నీలకంఠం బాలకిష్టయ్య

సుల్తాన్‌బజార్ (కోఠి గేటు ఎదుట), హైద్రాబాద్.

నేడు మాషాపు తెరచివుంచబడును.

(A. A)

FOR

Printers' Requisites Such as:

Paper Cutting Machine, Proof Press, Hard Press, Perforating Machine, Lead and Rule Cutters, Die Stamping Machine.

and Such other Materials

Manufacturers of

Printing Machine Parts Accessories & General Engineers.

Contact :



MOHAN INDUSTRIES (Regd)
470, Thiruvothiyur High Road, Madras—21, S. India.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

టెండరు నోటీసు

కింద పేర్కొనిన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండి, దిగువ పేర్కొన్న పనికి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి:-

వ. నెం.	పనిపేరు	కంట్రాక్టు మొత్తం సుమారు.	అగ్రిమెంటు పద్ధతి.	చలానా రూపంలో మాత్రమే టెండరుతో పాటు పంపవలసిన 2 1/2 శాతం బయానా ధనం.
1.	ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో అడిగమెట్టులో ఇంజనీరింగ్ కళాశాల హాస్టలు నిర్మాణం. రు. 1,72,200		పూర్తి కంట్రాక్టు.	రు 4,305

1. టెండర్లు 18-11-58 తేదీ పా॥ 3-30 గంటలవరకు స్వీకరించబడును.
2. హెడ్ క్వార్టర్స్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే టెండర్లు 18-11-58 తేదీ సా॥ 4 గంటలకు తెరువబడును.
3. రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతో సహా టెండరు పత్రము అమ్మకం పన్నుతోసహా రు. 12-75 న. పైల వెలకు 5-11-58నుండి 15-11-58 వరకు -యీ రెండురోజులుసహా-ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో విక్రయించబడును
4. అగ్రిమెంటు బాండు సంతకంచేసిన తేదీ మార్కవుట్ తేదీగా పరిగణించి ఆ తేదీనుండి 12 నెలలలోగా పని యావత్తు పూర్తి చేయవలెను.
5- ఆదాయపు పన్ను, అమ్మకాలపన్నుల క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే యీపనికి టెండరు పంప నర్హులు.
6 ఈపని ఎం.డి.ఎస్.ఎస్. అనుసరించి జరుగవలెను.

సం. పి. టి, సోమసుందరం

హెడ్ క్వార్టర్స్ సర్కిల్, పి.డబ్ల్యు.డి.
సూపరింటెండింగ్ ఇంజనీరు తరపున
హైదరాబాదు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలన - స్పెషల్ -ఎ-శాఖ

కావలెను

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ హైయర్ జుడిషియల్ సర్వీసులో దిగువ పదవుల కొరకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తులు తేది 30-11-1958 సాయంత్రము 5 గంటలవరకు స్వీకరించబడును. ఈ నియామకములు నేరుగా ఎన్నుకొను పద్ధతిపై - (డైరెక్టు రిక్రూట్‌మెంటు) జరుగును.

పదవి పేరు	పదవుల సంఖ్య
జిల్లా మరియు సెషన్సు జడ్జీలు	5

దరఖాస్తుదారుడు 5-7-1954కుపూర్వం మద్రాసుహైకోర్టులోనూ, 5-7-1954 అనంతరము గుంటూరులోని ఆంధ్ర హైకోర్టులోనూ, లేక 1-11-1956 కు పూర్వం హైదరాబాద్ హైకోర్టులోనూ, లేక 1-11-56 అనంతరము ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులోనూ అడ్వొకేటు అయివుండాలి లేదా కనీసం 7 సంవత్సరాల కాల పరిమితికి తక్కువ కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఏజిల్లా కోర్టులోనైనా ప్లీడరుగా ప్రాక్టీసుచేసివుండాలి. 1-10-1958 నాటికి అభ్యర్థి 45 సంవత్సరముల వయస్సు నిండరాదు. మంచి శరీరారోగ్యము, మంచి అలవాట్లు కలిగి వుండాలి. శారీరకమైన లోపము, లేక దౌర్బల్యము ఏ మీ ఉండరాదు.

ఎన్నికైన అభ్యర్థి సంవత్సరం పాటు రు. 1000-60-1800-50-1800 స్కేలులో రు. 1000 ల ప్రాథమిక వేతనముతో ప్రొబేషన్‌లో వుంటాడు.

2. టైప్టిమోనియల్స్‌తో సహా దరఖాస్తులు సాధారణ పరిపాలన-స్పెషల్ - ఎ-శాఖకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో 30-11-1958 తేదీ సా॥ 5 గంటలలోగా అందవలెను.

3. యింటర్వ్యూకు పిలువబడిన మొదట అప్పుడుగానీ, పదవిలోకి రావటకు వచ్చునప్పుడు గానీ, ఎన్నికైన అభ్యర్థికి ప్రయాణ భత్యం ఏమీ చెల్లించబడదు.

సం. యం. పురుషోత్తమ పాయ్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.
హైదరాబాదు, ద.

సైకిల్ పోయినది

ఫిలిప్సు సైకిల్ ఫ్రేం నెం. 281792 రు చెక్సి పాపు నేం రిగల దానిని 6-10-58 తేదీన గిరాకి ఒక పిల్లవానినుండి మోసంచేసి తీసుకుపోయినాడు. పట్టించిన వారికి మంచి బహుమానము.

యం. యూసుఫుద్దీన్
పోస్టు ఆలేరు
భువనగిరి తాలూకా
C. Rly

నేడు మాషాపు తెరిచిఉండును
ప్రతిరూపాయిమీద 12న. పైసా రిబేటు
అన్నిరకముల చేనేత వస్త్రములకు
ప్రసిద్ధి నిలయం

ఆలిండియా
హ్యాండ్‌లూమ్‌హౌస్
నాంపల్లి స్టేషన్‌రోడ్,
హైదరాబాదు
A C 1.

ట్యునీషియాకు భారత రాయబారి

శ్రీ ఆర్. గోబర్ధన్ నియామకం

న్యూఢిల్లీ, అక్టో 17

మొరాక్కోలో భారత రాయబారిగా నియమితులైన శ్రీ ఆర్. గోబర్ధన్‌ను ట్యునీషియాలోకూడా భారత రాయబారిగా నియమించినట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది ఆయన మకాం రబాత్‌లో వుంటుంది.

Edited Printedand PublishedbyN.Narotham Reddy M. A forthe Golkonda Publication Ltd at the Golkonda PressHyderabad (A.P.)

నేటి రాత్రి నేటి రాత్రి

సోహరాబ్ మోడి ఇదివరలో తీసిన 'జైలర్' చిత్రముకు సరిక్రొత్త చిత్రము.

మినర్వా మూవీటోన్ వారి
'జైలర్'

దీని కథ భావములతో నిండియున్నది.
దీని దర్శకత్వము పూర్తిగా వేరైనది.
దీని సంగీతము హృదయములను రంజింప చేయును.

మినర్వా మూవీటోన్ వారి
'జైలర్'

దీనిలోని నటన అత్యద్భుతమైనది.
దీనిలోని మాటలు, పాటలు తాత్పర్యముతో నిండియున్నవి.
దీనిలోని పాటలు అతి మనోహరమైనవి.

జైలర్

-: తారలు :-

సోహరాబ్ మోడి, గీతాబాలి, అభిజట్టాచార్య, దేశిఇరాని, కామినీకౌశల్ మరియు ప్రతిమాదేవి.

దర్శకత్వం:
సోహరాబ్ మోడి.
సంగీతం:
మదన్ మోహన్.
లిరిక్స్: రాజేంద్రకృష్ణ.

ప్యాలెస్ హైద్రాబాదు.
కమల్ హైద్రాబాదు.
అజంతా సికింద్రాబాదు.

నేడు 4 ఆటలు
12-30; 3-30; 6-30; 9-30గం.
రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30గం॥

నేడు 3 ఆటలు
3-30; 6-30; 9-30 గం

సెలెక్టు పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

(Trupix)

విజయవంతమైన 4 వ సంయుక్త వారము.

అనగననగ ఒక యింటి- ఆసామి గలడు. అతను
సుబ్బారాయు-డను పేర బరగు భార్యతాయారమ్మ-
పరమ గయ్యాళి తల్లి పార్వతమ్మయు- తంటాలమారి

అనుపమ చిత్రం

అత్తా ఒక ఇంటి కోడలే!...

తా॥ జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, హేమలత, ప్రమీల, సూర్యకాంతం, చదలవాడ, కుటుంబరావు మరియు సీత.
నిర్మాత, దర్శకుడు:- తిలక్.

సాగర్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 2-15, 6-00, 9-30 గం॥

గమనిక:- అక్టోబర్ 20 నుండి 22 వరకు ప్రతిరోజు సా॥ 2-15 గం॥ మ్యాటిని.

రాజరాజేశ్వరి - వరంగల్.

పూర్ణా రిలీజ్.

[Cima]